సాక్షి 24|7

గుంటూరు

సోమవారం 21-8-2017



■ సండే.. సండడే

హ్యాపీ సండే.. మళ్లీ వచ్చేసింది. నగరంలో సందడి చేసింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని.. సంప్రదాయ నృత్యాలతో అలరించారు.. వెస్టర్న్ డ్యాన్స్‌తో ఉర్రూతలూగించారు.. యోగ విన్యాసాలతో ఆకట్టుకున్నారు.. సంప్రదాయ క్రీడలతో ఉల్లాసంగా గడిపారు. మొత్తంగా హ్యాపీ సండే కార్యక్రమంగా సరదా సరదాగా సాగింది.

20లో

■ రంగస్థల క్రాంతి.. లహరి

చదువు మెకానికల్ ఇంజనీరింగ్.. పర్యాటకంలో పీజీ.. అయినా జీవితం యాంత్రికంగా ఉండకూడదనుకున్నారామె. రంగస్థలంపై అరంగేట్రం చేసి నాటక కళకే అంకితమయ్యారు. కళలంటేనే ఆమడ దూరం పరిగెడుతున్న నేటి యువతలో తాను ప్రత్యేకమని చాటుతున్నారు.

10లో



54 ఎకరాలు	6,630	3,370
ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన భూమి	ప్రభుత్వం ప్రకటించిన ఇళ్లు	రెండో విడత ప్రకటించినవి

■ హౌస్ ఫర్ ఆల్

పైసా వసూల్

- మొదటి విడత భూమి.. ఇంకా వివాదంలోనే
- రెండో విడతకు.. స్థల సేకరణే పూర్తికాలేదు
- లబ్ధిదారుల్లో అయోమయం
- అక్రమ వసూళ్లలో అధికార పార్టీ నేతలు



అట్టహాసంగా శంకుస్థాపన చేశారు.. నేటికీ స్థలసేకరణే పూర్తిచేయలేదు.. ఇక ఇళ్లెప్పుడు పూర్తయ్యేనో? (ఫైల్)

భూములు లేవు.. లబ్ధిదారుల జాబితా ప్రకటించలేదు.. హడావుడిగా టెండర్లు పిలిచేశారు.. శంకుస్థాపన అట్టహాసంగా నిర్వహించేశారు.. వివాదాస్పద భూమిని కేటాయించారు.. రెండో విడత పేరుతో మరో 3,370 గృహాలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించేశారు.. దీనికి ఇంతవరకు స్థల సేకరణ పూర్తి కాలేదు.. లబ్ధిదారుల జాబితా ప్రకటించకముందే ఇల్లు ఇప్పిస్తామంటూ అధికార పార్టీ నేతలు మాత్రం ఒక్కొక్కరి నుంచి రూ.5 వేల నుంచి రూ.10 వేలు చొప్పున 'పైసా వసూల్' కానిచ్చేస్తున్నారు. ఇదీ జిల్లాలో హౌస్ ఫర్ ఆల్ దుస్థితి.

2లో



ఓ తయారీ కేంద్రంలో డ్రమ్ములో బూజు పట్టి ఉన్న పచ్చడి (ఫైల్)

■ కల్తీ కహానీ

- మంగళగిరి కేంద్రంగా కల్తీ పచ్చళ్ల తయారీ
- 100కు పైగా కేంద్రాలు
- డ్రమ్ముల్లో పరిశుభ్రత లేకుండా నిల్వలు
- అనేక జిల్లాలకు యథేచ్ఛగా సరఫరా

9లో

■ బరితెగించిన ఇసుకాసురులు

ఇసుకాసురులు బరితెగించారు.. అధికారం ముసుగులో ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపడుతున్నారు.. మేట తొలగింపు పేరుతో పొలాలనూ తవ్వేస్తున్నారు.. దీంతో ఆయా ప్రాంతాలు వరదల సమయంలో ముంపు బారిన పడే పరిస్థితి కనిపిస్తోంది.

13లో



అక్రమ తవ్వకాలకు నిదర్శనం ఈ చిత్రం

గోదావరిలో యువకుడి గల్లంతు

కొవ్వూరు (పశ్చిమగోదావరి): గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం విజ్ఞానపురం గ్రామానికి చెందిన కనపర్తి సురేంద్ర (20) అనే యువకుడు ఆదివారం సాయంత్రం కొవ్వూరులోని గోష్పాదక్షేత్రం వద్ద గోదావరిలో స్నానానికి దిగి గల్లంతయ్యాడు. గౌరీపట్నం మేరీ మాత ఆలయానికి బస్సులో వచ్చిన 24 మంది గోదావరిలో పుణ్యస్నానాల కోసం వచ్చారు. ఇటీవల సురేంద్ర టాటా ఏస్ ఆటో కొనుగోలు చేసినట్టు, ఆ ఆటోకి మొక్కు చెల్లించుకునే నిమిత్తం స్నేహితులతో కలిసి గౌరీపట్నం వచ్చినట్టు తెలిసింది. అగ్నిమాపకశాఖ అధికారి కె.సత్యానందం ఆధ్వర్యంలో సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.

సినిమాకు తీసుకెళ్లలేదని..

- కాల్వలోకి దూకి వివాహిత ఆత్మహత్యాయత్నం
- భార్య కోసం కాల్వలో దూకిన భర్త
- ఇద్దరి ప్రాణాలు కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్



కాల్వలోకి దూకిన భార్యభర్తలు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : సినిమాకు వెళ్దామంటే భర్త నిరాకరించాడని ఓ వివాహిత కాల్వలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం జరిగింది. వాంబేకాలనీకి చెందిన తిరుపతమ్మ, రాజారెడ్డికి ఆరు నెలల కిందట ప్రేమ వివాహం జరిగింది. ఆదివారం సినిమాకు వెళ్దామని తిరుపతమ్మ తన భర్తను కోరింది. అందుకు అతను నిరాకరించాడు. కోపంతో ఇంటి నుంచి ధర్నాచౌక్ వద్దకు చేరుకున్న తిరుపతమ్మ అక్కడి రైవస్ కాల్వలో దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. ఆమెను అనుసరిస్తూ వచ్చిన భర్త రాజారెడ్డి తనకు ఈత రాకపోయినా కాపాడేందుకు కాల్వలో దూకాడు. ధర్నాచౌక్‌లో విధి నిర్వహణలో ఉన్న ఏఆర్ కానిస్టేబుల్ ఏ.శ్రీనివాసులు దంపతులు కాల్వలో దూకడాన్ని గమనించి కాపాడి, సురక్షితంగా ఒడ్డుకు చేర్చాడు.

కానిస్టేబుల్‌ను అభినందించిన జాయింట్ సీపీ


కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులు

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన తిరుపతమ్మ, రాజారెడ్డి దంపతులను కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులును జాయింట్ సీపీ బీవీ రమణకుమార్ అభినందించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి దంపతుల ప్రాణాలకు కాపాడిన కానిస్టేబుల్ పేరును అవార్డుకు సిఫార్సు చేస్తున్నట్లు ప్రకటించారు. దంపతులిద్దరితో మాట్లాడి తగాదాలు లేకుండా కలిసిమెలిసి జీవించాలని సూచించారు.

సబ్‌జైలు ఖైదీలతో ఇంటి పని

- జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసబాబు విచారణ



గుడివాడ టౌన్ : సబ్ జైల్లో ఖైదీలుగా ఉన్న వారిని క్వార్టర్స్ మరమ్మతులకు జైలర్ వినియోగించిన సంఘటన ఆదివారం పట్టణంలో వెలుగుచూసింది. సేకరించిన వివరాల ప్రకారం.. స్థానిక సబ్‌జైల్ జైలర్‌గా పనిచేస్తున్న దుర్గారావు రిమాండ్ ఖైదీలుగా ఉంటున్న ఐదుగురిని ఇంటి మరమ్మతు పనులకు వాడారు. దీనిని గమనించిన మీడియా.. వార్తను వెలుగులోకి తేవడంతో జూనియర్ సివిల్ జడ్జి సబ్‌జైల్‌ను తనిఖీ చేసి వివరాలు సేకరించారు. దీనిపై జైలర్‌ను వివరణ కోరగా ఆదివారం సెలవు దినం కావడంతో మంచి ప్రవర్తన కలిగిన ఖైదీలను ప్రభుత్వానికి సంబంధించిన క్వార్టర్స్‌ను బాగుచేయించేందుకు వినియోగించిన మాట వాస్తవమేనన్నారు. రికార్డులు తనిఖీ చేసిన అనంతరం న్యాయమూర్తి శ్రీనివాసబాబు మాట్లాడుతూ ఖైదీలను బయట పనులకు వినియోగించినట్లు మీడియా ద్వారా తెలుసుకున్న న్యాయశాఖ వెంటనే తనిఖీలు నిర్వహించిందన్నారు. ఖైదీల నుంచి వివరాలు తెలుసుకున్నామని, మండల లీగల్ సెల్‌కు నివేదిక సమర్పిస్తామని ఆయన తెలిపారు.

హౌస్ ఫర్ ఆల్‌లో పైసా వసూల్

- ఇళ్లు ఇప్పిస్తామని టీడీపీ నాయకుల వసూళ్ల పర్వం
- భూమి సమీకరణ పూర్తికాకముందే ఆర్భాటంగా శంకుస్థాపన
- అర్హుల నిర్ధారణకు బృందాల విచారణను అడ్డుకుంటున్న వైనం
- ఒక్కొక్కరి నుంచి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు
- 6,630 ఇళ్లకు గాను తొలి విడతలో 3 వేల ఇళ్లు మాత్రమే నిర్మాణం

సాక్షి, గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో హౌసింగ్ ఫర్ ఆల్ పేరుతో ఇళ్లు లేని నిరుపేదలందరికీ బహుళ అంతస్థుల సముదాయంలో ఇళ్లు నిర్మించి ఇస్తామంటూ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఆర్భాటంగా ప్రకటించారు. పథకానికి ఈ ఏడాది జూన్ 19వ తేదీన జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు హడావుడిగా శంకుస్థాపన చేశారు. 54 ఎకరాల్లో 6,630 గృహాలు నిర్మిస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం టిడ్కో సంస్థకు 54 ఎకరాల భూమి అప్పగించి నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా, కొంత భూమి కోర్టు వివాదంలో ఉండటంతో కేవలం 24 ఎకరాల భూమి మాత్రమే అప్పగించింది. శంకుస్థాపన చేసి రెండు నెలలు దాటుతున్నా భూమిని అప్పగించకపోవడంతో ఇప్పటివరకూ పనులు ప్రారంభించనే లేదు. ప్రస్తుతం పనులు దక్కించుకున్న టిడ్కో సంస్థ అప్పగించిన 24 ఎకరాలనే చదును చేసి 3 వేల గృహాలు నిర్మించనుంది. వివాదం ఎప్పుడు తేలుతుందో? మిగతా భూమి ఎప్పుడు అప్పగిస్తారో తెలియని పరిస్థితి. మిగతా 3,630 గృహాల నిర్మాణం ప్రస్తుతానికి ప్రశ్నార్థకంగా మారింది.

మరో 3,370 నిర్మాణాలు?

రెండో విడతలో మరో 3,370 గృహాలు నిర్మిస్తామంటూ అధికారులు ఇప్పటికే లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. భూసమీకరణ మాత్రం ఇప్పటికీ సమస్యగానే ఉంది. వీరికి అడవి తక్కెళ్లపాడులో స్థలం లేకపోవడంతో చౌడవరం, మరో విలీన గ్రామంలో స్థలం సేకరించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.


హౌస్ ఫర్ ఆల్ పథకం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనందబాబు, ఎమ్మెల్యేలు రావెల, మోదుగుల తదితరులు

ప్రభుత్వానికి చెల్లింపులు ఇలా..

ఈ పథకానికి సింగిల్ బెడ్‌రూమ్ అయితే లబ్ధిదారుడు రూ. 50 వేలు, డబుల్ బెడ్‌రూం అయితే రూ. లక్ష చొప్పున ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. తర్వాత కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.1.50 లక్షల రాయితీ లభిస్తుంది. మిగతా నగదు బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. వీటిని లబ్ధిదారుడు నెల నెలా చెల్లించాల్సి ఉంటుంది.

అక్రమాలు బయటపడతాయని విచారణ అడ్డగింపు..

పదివేల మందితో కూడిన లబ్ధిదారుల జాబితాపై విచారణ జరిపేందుకు గాను నగరపాలక సంస్థ పరిధిలో 16 బృందాలు ఏర్పడ్డాయి. విచారణ జరిపితే తమకు అనుకూలంగా అనర్హులకు ఎక్కడ ఇళ్లు రాకుండా పోతాయోనన్న భయంతో టీడీపీ డివిజన్‌స్థాయి నాయకులు బృందాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లకుండా ఆపుతున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పటికే లబ్ధిదారులు ఒక్కొక్కరి నుంచి రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకూ బొక్కేసిన టీడీపీ నాయకులు జాబితా ప్రకటించక ముందే వారి నుంచి డీడీలుసైతం సేకరించారని తెలుస్తోంది. డీడీలు ఇవ్వకపోతే ఇల్లు రాదేమోననే భయంతో లబ్ధిదారులు డీడీలు తీసి మరీ అధికార పార్టీ నేతలకు అప్పగించడం మమనార్హం. లబ్ధిదారుల జాబితాలో తమ పేరు ఉందా? లేదా? అసలు ఇల్లు ఎక్కడ ఇస్తారు? అనే సమాచారంపై ఎలాంటి స్పష్టత లేకపోవడంతో అయోమయ పరిస్థితి నెలకొంది.

24 ఎకరాల్లో 3 వేల ఇల్లు నిర్మించేందుకు ఏర్పాట్లు..

హౌస్ ఫర్ ఆల్ ద్వారా మొదటి విడతలో 54 ఎకరాల్లో 6,630 గృహాలు నిర్మించేందుకు శంకుస్థాపన చేశాం. ప్రతిపాదిత భూమిలో కొంత కోర్టు వివాదాల్లో ఉండటంతో కేవలం 24 ఎకరాల్లో ప్రస్తుతం 3 వేల ఇళ్లు మాత్రమే నిర్మిస్తున్నాం. ఈలోపు మిగతా భూమి కూడా అప్పగిస్తే రెండో విడత ప్రారంభిస్తాం. మరో 3,370 గృహాలు నిర్మిస్తాం. అధికారులు ఇప్పటికే అన్వేషణలో ఉన్నారు. భూమి సమీకరించగానే టెండర్లు పిలుస్తాం.

– టిడ్కో ఎస్ఈ కోటేశ్వరరావు

వరిపై వట్టి ప్రచారమే..!

- పట్టిసీమ ద్వారా నీళ్లిచ్చినా పశ్చిమ డెల్టాలో పూర్తి కాని నాట్లు
- గతేడాది కంటే భారీగా తగ్గిన మిర్చి సాగు
- పెరిగిన పత్తి విస్తీర్ణం
- కౌలు రైతులకు అందని రుణాలు

సాక్షి, అమరావతి బ్యూరో: ‘ పట్టి సీమ ద్వారా నీరు ఇచ్చాం.. రైతులు రెండు నెలల ముందే వరి సాగు చేసుకొనే అవకావం వచ్చింది..’ అని ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారంతో ఊదరగొట్టింది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం రైతులు పెద్దగా ఆసక్తి చూపలేదు. ఆగస్టులోనే ప్రారంభిస్తున్నారు. కారణం పశ్చిమ డెల్టా రైతులు ప్రభుత్వ ప్రచారాన్ని పట్టించుకొలేదు. రైతులు సంప్రదాయబద్ధంగా ఏటా సాగు చేస్తున్న మాదిరిగా ఈ నెలలోనే వరి సాగు ప్రారంభించారు. దీనికి ప్రధాన కారణం జూన్ నెలలోనే సాగు ప్రారంభిస్తే అక్టోబరు, నవంబరులో పంట కోత వస్తోంది. ఆ సమయంలో తుఫాన్‌లు వస్తే భారీ నష్టం సంభవిస్తుందనే కోణంలో రైతులు ఆలోచిస్తున్నారు.

సాగు వివరాలు (ఎకరాల్లో)

జిల్లాలో ఏటా ఖరీఫ్ వరి సాగు విస్తీర్ణం	5,24,577.5
ప్రస్తుతం వెద పద్ధతిలో సాగైన విస్తీర్ణం	80917.5
ఇటీవల నాట్లు పూర్తయింది	1,27,702
ఈ ఏడాది సాగైన మొత్తం విస్తీర్ణం	2,08,620


అమృతలూరులో వరి నాట్లు వేస్తున్న కూలీలు

భారీగా తగ్గిన మిర్చి సాగు..

జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 13,38,035 ఎకరాలు కాగా, ఇప్పటి వరకూ కేవలం 7,83,765 ఎకరాల్లో మాత్రమే పంటలు సాగయ్యాయి. ఇందులో 4,63,527 ఎకరాల్లో పత్తి పంట సాగు కావడం గమనార్హం. గతేడాది మిర్చి పెద్దఎత్తున సాగు చేయగా ఈ ఏడాది పత్తి సాగుపై రైతులు దృష్టి సారించారు. ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోయింది. గతేడాది ఇదే సమయానికి 1,02,105 ఎకరాల్లో మిర్చి సాగు చేపట్టగా ఈసారి కేవలం 29,810 ఎకరాల్లో మాత్రమే మిర్చి సాగు చేయడం గమనార్హం. నాగార్జున సాగర్ కుడికాలువ పరిధిలో ఈ ఏడాది వరి సాగు చేసే అవకాశం లేకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయంగా పత్తి సాగు చేస్తున్నారు. అపరాల పంటలు వేసేందుకు కూడా ఆసక్తి చూపటం లేదు.

కౌలు రైతులకు కష్టాలే....

కౌలు రైతుల పట్ల ప్రభుత్వ సవతి ప్రేమ చూపిస్తోంది. జిల్లాలో ఖరీఫ్ రుణ లక్ష్యం రూ. 5,193 కోట్లు కాగా, ఇప్పటివరకూ రూ.4,000 కోట్లకు పైగా రుణాలు అందాయి. ఇప్పటికే వరి పంటకు తప్ప, అన్ని రకాల పంటలకు పంట బీమా గడువు ముగిసింది. జిల్లాలో దాదాపు 2 లక్షల మందికి పైగా కౌలు రైతులు పంట సాగు చేస్తున్నారు. అయితే వీరిలో ఎల్ఈసీ కార్డులు, సీఓసీ పత్రాలు కేవలం 70,000 మందికి మాత్రమే అందాయి. ప్రభుత్వం ఈ ఏడాది కచ్చితంగా రైతులకు ఇస్తున్న రుణాల్లో 10శాతం రుణాలను కౌలు రైతులకు ఇవ్వాలని నిబంధన పెట్టింది. అంటే రూ.400 కోట్ల మేర కౌలు రైతులకు రుణాలు ఇవ్వాల్సి ఉంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం కేవలం 14,000 వేల మంది కౌలు రైతులకు నామమాత్రంగా రూ. 62 కోట్లు ఇవ్వడం గమనార్హం. వరి పంటకు సైతం ఆగస్టు 21తో బీమా గడువు ముగుస్తోంది. ఖరీఫ్‌లో ఇంకా దాదాపు 5 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయాల్సింది. వీరంతా పంటల బీమా చేసుకొనే అవకాశం కోల్పోనున్నారు.

- భారీ వర్షానికి కొట్టుకుపోయిన ఎండుచేపలు
- రూ.20 లక్షల మేర నష్టం
- తీరంలో ఆకలి కేకలు

చేప ఎండేలోగా వానొచ్చేసింది..!





తడిచిన చేపలు

బాపట్ల: ఎగిసిపడుతున్న కెరటాలకు ఎదురొడ్డి జీవనం సాగించే మత్స్యకారులకు ఈ ఏడాది అన్ని కష్టాలే ఎదురవుతున్నాయి. ఈ ఏడాది ఏ గడియలో ఐల వలల వేటలు సాగించారో కానీ వలలు వేసినప్పటికీ నుంచి వాళ్లను వరుణుడు వెంటాడుతున్నాడు. వలలు రెండు నెలల క్రితం ప్రారంభించినప్పటికీ మొన్నటి దాక చేపలు పడక రేయింబవళ్లు కష్టపడినా కనీసం రోజుకు రూ.100 నుంచి 150 కూడా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవించారు. నెల మొదటి వారంలో వేట కలిసొచ్చినప్పటికీ 15 రోజులుగా కురిసిన వర్షాలకు మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. కురిసిన వర్షం మత్స్యకారుల ఆశలపై నీళ్లచల్లింది. దీంతో ఎండబెట్టుకున్న చేపలన్నీ తడిచిపోయి కాలువల గుండా కొట్టుకుపోయి సముద్రంలో కలిశాయి.

రూ. 20 లక్షల మేర నష్టం..

15 రోజుల క్రితం వేటాడిన చేపలను సూర్యలంక సమీపంలో ఫారెస్ట్ భూమి (పర్ర)లో ఎండపెట్టుకున్నారు. నేడో రేపో లారీలకు లోడ్ చేస్తే వచ్చిన సొమ్ముతో కుటుంబ అవసరాలు తీర్చుకోవచ్చంటూ ఆశగా ఎదురు చూస్తున్న మత్స్యకారుల ఆశలను వరుణుడు తుడిచేశాడు. వారం రోజులుగా అనేకసార్లు వర్షాలు కురవడంతో వాగులు, పర్ర మొత్తం మునిగిపోయి చేపలు కాలువ ద్వారా కొట్టుకుపోయాయి. పూర్తిగా ఎండిపోయిన చేపలు తడిచిన తర్వాత ఎందుకు పనిరాకుండా పోతాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి రూ. 20 లక్షల వరకూ నష్టం వాటిల్లుతుందని చెప్పారు. ఇదిలా ఉండగా వర్షంతో పాటు అలల ఉధృతికి సముద్రంలో లంగర్ వేసి ఉన్న పడవలు వడ్డుకు కొట్టుకు వచ్చి ఐలవలలు తీరం వెంబడి ఇసుకు పూడుకుపోయి తెగిపోయాయి. వీటిని సరిచేసుకోవడానికి మరో వారంరోజుల సమయం పడుతుందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జీజీహెచ్‌లో అర్ధరాత్రి అందని వైద్యం

- సిబ్బంది నిర్లక్ష్య వైఖరితో ఇబ్బందులు
- కొందరు మద్యం తాగి విధులకు వస్తున్న వైనం..
- శనివారం రాత్రి ఇద్దరు క్షతగాత్రులను ఇబ్బంది పెట్టిన సిబ్బంది



చికిత్సపొంతున్న సుంకర గణేష్



చికిత్సపొందుతున్న నల్లూరి ప్రవీణ్

గుంటూరు ఈస్ట్: అర్ధరాత్రి ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో జీజీహెచ్‌లో వైద్యం పొందడానికి వచ్చిన వారిని సిబ్బంది పట్టించుకోకపోవడంతో తరచూ వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. శనివారం అర్ధరాత్రి మరో వివాదం వెలుగులోకి వచ్చింది. తెలిసిన వివరాల ప్రకారం.. వడ్లమూడిలో నడిచివెళ్తున్న తెనాలి చెంచుపేటకు చెందిన సుంకర గణేష్, నల్లూరిప్రవీణ్ కుమార్‌ను ఆటో ఢీట్టింది. ఈ ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వారిని108లో జీజీహెచ్ అత్యవసర విభాగానికి తరలించారు. సిబ్బంది ఇద్దరిని స్ట్రెచర్ మీద అరగంట సేపు అలాగే వదిలేశారు. వారి వెంట వచ్చిన వారు గగ్గోలు పెట్టినా పట్టించుకోలేదు. ఇదే విషయాన్ని నైట్ విధుల్లో ఉన్న ఓ వైద్యాధికారికి ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో విధుల్లో ఉండాల్సిన సీఎంఓ నిద్రిస్తుండగా మిగిలిన వారు అందుబాటులో లేరు. మరో యువ వైద్యుడు మాత్రమే అక్కడ ఉన్నారు. చివరకు వైద్యాధికారి వచ్చి కేకలు వేయడంతో సిబ్బంది వైద్యం ప్రారంభించారు. నెలరోజుల క్రితం ఏటీ అగ్రహారంలో పురుగుల మందు తాగిన ఓ మహిళను ఆమె బంధువులు రాత్రి అత్యవసర విభాగానికి తీసుకువచ్చారు. స్ట్రెచర్‌పై ఉన్న ఆమెను అరగంట వరకూ సిబ్బంది వార్డుకు తరలించలేదు. ఇలాంటి ఘటనలు రాత్రిళ్లు సర్వ సాధారణమవుతున్నాయి. అత్యవసర విభాగంలో శనివారం అర్ధరాత్రి విధుల్లో ఉన్న ఓ అధికారి, మరో అధికారి కింద పనిచేసే ఓ ఉద్యోగి మద్యం తాగి వచ్చి హల్‌చల్ సృష్టించారు. అత్యవసర విభాగం లోపల వెలువల మద్యం మత్తులో సిబ్బందిపై కేకలు వేస్తూ తిరిగారు. ఇప్పటికైనా జీజీహెచ్ ఉన్నతాధికారులు సక్రమంగా వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

పత్రాలు సక్రమంగా ఉంటేనే బస్సులు రోడ్లపైకి

సాక్షి స్పందన

పాతగుంటూరు : ఆర్టీసీ ఆధ్వర్యంలో తిరుగుతున్న అద్దె బస్సులకు అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయని గుంటూరు -1, 2 డిపోల మేనేజర్లు శివరామ్, మల్లికార్జునరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మో ఆర్టీసీ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం అంటూ శనివారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి వీరు స్పందించారు. ఆర్టీసీ సంస్థలో ఫిటనెస్ లేని బస్సులను అనుమతించబోమని, ఎప్పటికప్పుడు అద్దె బస్సుల ఫిటనెస్‌లను పరీక్షిస్తామని తెలిపారు. సర్టిఫికెట్లు ధ్రువీకరించిన బస్సులను మాత్రమే రోడ్లపైకి అనుమతిస్తామని తెలిపారు. అదే విధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా రోడ్లపైకి బస్సులను అనుమతించబోమని పేర్కొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



వినుకొండ: వినుకొండ పట్టణ శివారులో ఆదివారం అనుమానాస్పద మృతి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వినుకొండ పట్టణ శివారులోని డెయిరీ వద్ద స్థానికులుకు ఓ వ్యక్తి మృతదేహం కనిపించింది. పోలీసులు అక్కడికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం వివరాలు వెల్లడించారు. చిలకలూరిపేటకు చెందిన ఎలక్ట్రీషియన్ నున్నావత్ లక్ష్మీనాయక్ (40) మృతదేహం కారంపూడి రోడ్డులోని ఓ డెయిరీ వద్ద పడి ఉంది. మృతుడి పిల్లలు ఈపూరులోని బంధువు స్వామినాయక్ వద్ద ఉంటున్నారని, వారిని చూసేందుకు వచ్చి అతిగా మద్యం తాగి ఇక్కడ పడిపోయినట్లు గుర్తించామన్నారు. మృతికి గల వివరాలు తెలియరావాల్సి ఉందన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు వినుకొండ ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

ఇద్దరు ఘరానా దొంగల అరెస్టు

- ఈ నెల 14న ప్రయాణికుడి బ్యాగ్ నుంచి రూ.10 లక్షలు అపహరణ
- నిందితుల స్వస్థలం విశాఖపట్నం



సంచిలో నగదు అపహరిస్తున్నట్లు చూపిస్తున్న నిందితులు (తలకు ముసుగు వేసిన వారు)

గుంటూరు ఈస్ట్ :

ప్రయాణికుల బ్యాగుల్లో చాకచక్యంగా విలువైన వస్తువులు అపహరిస్తూ ఎప్పటికప్పుడు తప్పించుకుతిరుగుతున్న ఇద్దరు కిలాడీలను పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా కేంద్రంలోని రూరల్ ఎస్పీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రూరల్ ఎస్పీ వెంకటప్పల్నాయుడు, డీఎస్పీ కె.నాగేశ్వరరావు ఈ మేరకు వివరాలు వెల్లడించారు. ఈ నెల 14న నరసరావుపేటకు చెందిన మద్దాల ఆంజనేయులు అనే చేపల కమిషన్ వ్యాపారి నెల్లూరు నుంచి చిలకలూరిపేటకు ఆర్టీసీ బస్సులో బ్యాగుతో ప్రయాణం చేశాడు. తీరా బస్సు దిగి చూశాక బ్యాగ్ కోసి ఉండటం గమనించాడు. బ్యాగ్‌లో రూ. 15 లక్షలు ఉండగా రూ. 10 లక్షలు అపహరణకు గురైనట్లు గుర్తించాడు. పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు పలువురు పాతనేరస్థులను విచారించారు. విచారణలో భాగంగా విశాఖపట్నానికి చెందిన బుర్రి సురేష్, కరణం సత్యబాబు చోరీకి పాల్పడినట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.9,96,000 రికవరీ చేశారు. చిలకలూరిపేటలో ఆంజనేయులు బస్సు దిగే సమయంలో ఇద్దరూ బస్సుడ్రైవర్‌తో వాదనకు చాకచక్యంగా చోరీకి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులపై గతంలో దువ్వాడ, శ్రీకాకుళం, విశాఖపట్నం హార్బర్, రావూరిపాలెం పోలీసు స్టేషన్లలో కేసులు ఉన్నాయి.

సీసీ కెమెరాలు లేకపోయినా చిలకలూరిపేట సీఐ సురేష్‌బాబు, సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్నారని రూరల్ ఎస్పీ ప్రశంసించారు.

పోలీసుల అదుపులో హత్యకేసు నిందితులు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ వెంకట అప్పలనాయుడు తదితరులు

గతనెల 30వ తేదీ నరసరావుపేటలో జరిగిన మహిళ హత్య కేసులో నిందితులైన నరసరావుపేటకు చెందిన పాత నేరస్థుడు సీతనబోయిన నాగేషుతో పాటు నిందితులు వాకా కోటేశ్వరి, అత్తిలి లక్ష్మణరావు, కొమ్ము ఏబులను అరెస్టు చేశారు. ఈ మేరకు రూరల్ ఎస్పీ వివరాలు వెల్లడించారు. నరసరావుపేట ఎస్.ఆర్.కె.టి కాలనీకి చెందిన రేవూరి లక్ష్మికి సీతనబోయిన నాగేషుతో లక్ష్మికి వివాహేతర సంబంధం ఉంది. ఈ నేపథ్యంలో ఇద్దరికి గొడవలు జరిగాయి. ఆమె నాగేషుపై గతంలో వేధింపుల కేసు కూడా పెట్టింది. పోలీసులు అతనిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. దీంతో పాతకక్షలను మనసులో పెట్టుకున్న నాగేషు కోటేశ్వరితో పాటు అత్తిలి లక్ష్మణరావు, కొమ్ము ఏబులతో కలిసి పథకం రచించాడు. జూలై 30వ తేదీన మాయమాటలు చెప్పి లక్ష్మిని కోటేశ్వరి ఇంటికి రప్పించి నోటిలో గుడ్డలు కుక్కి విద్యుత్ వైరుతో మెడకు ఉరి బిగ్గించి హత్య చేశారు. మృతదేహాన్ని ముట్టగట్టి చిలకలూరుపేట మండలం పోతవరం గ్రామ శివారులో పడేశారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఇటీవల నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. లక్ష్మి నుంచి అపహరించిన రూ. 1.50 లక్షల విలువైన నగలను స్వాధీనం చేసుకున్నారు. కేసు పురోగతిలో కృషి చేసిన చిలకలూరుపేట సీఐ సురేష్‌బాబు, సిబ్బంది డి.రోశిబాబు, ఎం.వి.రామరాజు, కె.ధనుంజయరావు, ఎస్‌కె. షాబుద్దీన్, డివి.చక్రపాణి, జి.రాజాకిషోర్, రాము, వి.శ్రీనివాసరావును అభినందించారు. అప్రమత్తంగా వ్యవహించినందున కేసు ఛేదించామన్నారు.

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : బాపట్ల - అంజయ్య : 95055 17849 ; బాపట్ల టౌన్ - కోటేశ్వరరావు : 96762 03348
కర్లపాలెం - ఏడుకొండల రెడ్డి : 98665 59513 ; పిట్టలవానిపాలెం - కోటి రెడ్డి : 93916 59196




కొండెక్కిన కూరగాయల ధరలు

- కిలో టమాటా రూ.65 నుంచి రూ.70
- కంటతడి పెట్టిస్తున్న ఉల్లి ధరలు

పిట్టలవానిపాలెం:

సంచిలో డబ్బులు తీసుకెళ్లి జేబులో కూరగాయలు తీసుకొచ్చే పరిస్థితులు రానున్నాయని పూర్వం పెద్దలు చెప్పిన చందంగా ఉంది నేడు కూరగాయల ధరల పరిస్థితి. ఆకాశానంటుతున్న ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా కుంగిపోతున్నారు. కిలో కూరగాయలు కొనేవారు అర, పావు కిలోలతో సరిపెట్టుకుంటున్న దుస్థితి ఏర్పడింది. టమోటా,బీర,క్యారెట్,బీట్‌రూట్ వంటి వాటి ధరలు సామాన్యుడికి అందకుండా పోయాయి. టమాటా ధర కిలో రూ.65 నుంచి రూ. 70 కి చేరింది.గోరు చిక్కుడు కిలో రూ.45 నుంచి రూ.50 ఉంది.కనీసం రూ.40 కి తక్కువ ఏ కూరగాయలు లేవు. ఉల్లిపాయలు నాణ్యతను బట్టి రూ.35 నుంచి రూ.40 వరకు ధర పలుకుతున్నాయి. తొలకరి వర్షాలు కురిసి, ఉష్ణోగ్రతలు తగ్గినా కాయగూరల దిగుబడి పెరుగుతున్నా ధరలు దిగివచ్చేలా లేదని అంటున్నారు.


మార్కెట్‌లో ఉన్న కూరగాయలు


ఘాటెక్కిన ఉల్లి

ఎన్నడూ లేదు



కూరగాయల ధరలు ఇంత దారుణంగా పెరగడం ఎన్నడూ లేదు. టమాటాల ధరలు మరీ అందనంత ఎత్తులో ఉన్నాయి. కూరగాయల జోలికి వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. ఇలాఅయితే సామాన్యులు పస్తులు ఉండాల్సి వస్తుంది.

–పోతర్లంక ప్రభాకర్, ఖాజీపాలెం

లాభపడుతున్న దళారులు



రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. దళారులకు, వ్యాపారులకు లాభాలు వస్తాయి. పెట్టుబడులు పెట్టి పంట పండించిన రైతులకు మాత్రం నష్టాలు మిగులుతున్నాయి.

–శివారెడ్డి, కప్పలవారిపాలెం

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి. బీరకాయలు కిలో రూ.4 నుంచి రూ.5 లకు కొనుగోలు చేస్తున్నారు. కనీసం మార్కెట్‌కు వెళ్లినా ఖర్చులు కూడా రాని పరిస్థితి నెలకొంది. అదే రైతులు కొనుగోలు చేసే సమయంలో మాత్రం వందల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది.

–శ్రీనివాసరెడ్డి ,పిట్టువారిపాలెం

మీ కోసం

కరెంటు బిల్లులు

కర్లపాలెం: పెదగొల్లపాలెం రామాలయం వద్ద సోమవారం విద్యుత్ సిబ్బంది కరెంటు బిల్లులు చెల్లించుకుంటారని విద్యుత్ ఏఈ యల్లావుల కోటేశ్వరరావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ బిల్లులు చెల్లించుకుంటామని ప్రస్తుత బిల్లులతోపాటు పాత బకాయిలు ఉన్నవారు చెల్లించి రసీదు తీసుకోవాలని ఆయన సూచించారు.

మూడు గ్రామాల్లో కరెంటు బిల్లులు..

పిట్టలవానిపాలెం చోడిపాలెం, భవనంవారిపాలెం, పిట్టువారిపాలెం గ్రామాల్లో సోమవారం కరెంటు బిల్లులు చెల్లించవచ్చని విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు భవనంవారిపాలెం, చోడిపాలెం గ్రామాల్లో, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పిట్టలవానిపాలెం గ్రామాలలో కరెంటు బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు.

నేడు మీకోసం ప్రజావాణి

కర్లపాలెం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మీకోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తహసీల్దార్ నూనె వెంకటప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేయాలని ఆయన సూచించారు.

ఖాజీపాలెంలో సంత

పిట్టలవానిపాలెం : మండలంలోని ఖాజీపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కూరగాయల సంత జరుగుతుంది.

నేడు ప్రజావాణి

పిట్టలవానిపాలెం : మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ చిన్నం సుధారాణి తెలిపారు.

వెండితెర తెలుగు/హిందీ



బాపట్ల

నేనే రాజు నేనే మంత్రి	విజయకృష్ణ
లై	అన్నపూర్ణ
ఫిదా	అలంకార్
జయజానకీ నాయక	శ్రీనివాస

ఖాజీపాలెంలో..

జయజానకీ నాయక	విజయలక్ష్మి

కర్లపాలెంలో..

గౌతమీనంద	తిరుమల వెంకటేశ్వర

పిట్టవానిపాలెంలో...

జయజానకీ నాయక	వెంకట్రామా పిక్చర్ ప్యాలెస్

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

బాపట్ల: పట్టణంలో సంజయ్‌గాంధీ కాలనీలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు విజయలక్ష్మీపురంలోని శ్రీసీతారామ పాఠశాల ఉపాధ్యాయులు ఆర్థిక సాయాన్ని అందించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఇళ్లు అగ్నిప్రమాదంలో కాలిబూడిద అవడంతో ప్రధానోపాధ్యాయులు పురం వెంకట సాంబశివరావు, ఉపాధ్యాయులు సాయం అందించేందుకు ముందుకొచ్చారు. రూ.6వేలు ఆర్థిక సాయం అందించటంతోపాటు వంటసామగ్రి, దుస్తులు బాధితులకు అందించారు. అగ్నిప్రమాద బాధితులను ఆదుకునేందుకు సహకరించిన ఉపాధ్యాయులు గుంటి ప్రగతి, జంజనం కుమారి,శివప్రసన్నలకు అభినందనలు తెలిపారు. యాజమాన్య కమిటీ చైర్మన్ సీహెచ్ ఉమ, మండల ఉపాధ్యాయులు ఏవీ నారాయణమూర్తి పాల్గొన్నారు.


అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం అందిస్తున్న ఉపాధ్యాయులు

దంత పరీక్షలకు అనూహ్య స్పందన

బాపట్ల: స్థానిక సీబీజెడ్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత దంతపరీక్షల క్యాంపునకు అనూహ్యస్పందన లభించింది. డాక్టరు అబ్రహాం బ్లెస్సి, డాక్టరు సజేనా అబ్రహాంలు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి సెక్రటరీ జె.క్రిష్టాఫర్, ట్రెజరర్ ఎన్.సంజీవ్ పాల్గొన్నారు. 100మంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు.



డెంటల్ క్యాంపును నిర్వహిస్తున్న సీబీజెడ్ నిర్వాహకులు

నేడు కార్యదర్శుల సమావేశం

కర్లపాలెం: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పీడీఎస్ శరత్‌బాబు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో మండల పరిధిలో మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యలు, ఉపాధిహామీ పనులపై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. సమావేశానికి మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులంతా హాజరు కావాలని ఆయన కోరారు.

బండ్లమ్మ వారికి ప్రత్యేక పూజలు

చందోలు(పిట్టలవానిపాలెం): మండలంలోని చందోలు, పిట్టలవానిపాలెం గ్రామాల్లో ఉన్న బగళాముఖి బండ్లమ్మ అమ్మవారి దేవాలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పసుపు, కుంకుమలతో అర్చనలు, అభిషేకాలు చేశారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవాలయ ప్రాంగణంలో పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడులు తీర్చుకున్నారు. దేవాలయం భక్తులతో కిటకిటలాడింది.

ఎంపీడీవోగా నేడు ప్రశాంతి బాధ్యతల స్వీకరణ

కర్లపాలెం: స్థానిక మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా ప్రశాంతి సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపడతారని ఇన్‌చార్జ్ ఎంపీడీవో శరత్‌బాబు ఆదివారం ప్రకటనలో తెలిపారు. తాడికొండ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డీగా పనిచేస్తున్న ప్రశాంతి ప్రమోషన్‌పై కర్లపాలెం ఎంపీడీవోగా వస్తున్నారని శరత్‌బాబు వెల్లడించారు.

మంచం పట్టిన పల్లెలు

- అధ్వానంగా పారిశుద్ధ్యం
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- జ్వరపీడితులతో అల్లాడుతున్న కప్పలవారిపాలెం
- పట్టించుకోని వైద్య, ఆరోగ్యశాఖ

పిట్టలవానిపాలెం:

వర్షాకాలం కావడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసింది. డ్రెయినేజీలు అస్తవ్యస్తంగా ఉండడంతో గ్రామాల్లో దోమలు విజృంభిస్తున్నాయి. ఫలితంగా ఖాజీపాలెం శివారు కప్పలవారిపాలెం గ్రామం మంచం పట్టింది. ఇంటింటా విష జ్వరపీడితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. వైద్యాధికారుల జాడ కనుమరుగవడంతో పల్లె ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో నిరుపేదలు ప్రయివేట్ వైద్యులు, ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు.

కొరవడిన అవగాహన..


గ్రామ శివారులో కదలని మురుగు

గ్రామాల్లో ఆరోగ్య కార్యకర్తలు ఉన్నా ప్రధానంగా సోకే వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయడంలో విఫలమయ్యారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. పారిశుద్ధ్య పనులపై గ్రామపంచాయతీ అధికారులు దృష్టి సారించడం లేదని ప్రజలు వాపోతున్నారు. దోమలు మందు పిచికారీ చేయాల్సి ఉన్నా అసలు పట్టించుకోకపోవడం వల్లనే


జ్వరంతో మంచం పట్టిన మహిళ

తమకు ఈ దుస్థితి పట్టిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కప్పలవారిపాలెం గ్రామంలో జ్వరాల పరిస్థితిపై చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణాధికారి సాంబయ్య మాట్లాడుతూ పారిశుద్ధ్యంపై దృష్టి సారించాల్సింది గ్రామపంచాయతీ వారని తమకు ఎలాంటి సంబంధం లేదని తెల్చి చెప్పారు. అయితే గ్రామంలో జ్వరాల నివారణ తీసుకున్న చర్యలను తెలిపేందుకు నిరాకరించారు.

నాలుగు రోజులుగా జ్వరం



నాలుగు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నాను. మందుల కోసం ఖాజీపాలెం ఆరోగ్య ఉపకేంద్రానికి వెళితే అక్కడ ఎవరూ ఉండడం లేదు.ఏ సమయంలో వెళ్లినా తాళం వేసి ఉంటుంది. ఏమి చేయాలో తెలియక ప్రయివేట్ వైద్యులను ఆశ్రయించాల్సి వస్తుంది.

– శివపార్వతి (జ్వరపీడితురాలు)

బ్లీచింగ్ చల్లిన పాపాన పోలేదు



గ్రామంలో మురుగు నీరు పెరిగి పోతున్నా పట్టించుకున్నవారు లేరు.కనీసం గ్రామంలో బ్లీచింగ్ కూడా చల్లేదు. ఎవరైనా మంత్రులు, ఉన్నతాధికారులు వస్తున్నారని తెలిస్తే మాత్రం రోడ్డుకు ఇరువైపులా సున్నం చల్లుతున్నారు.

– కప్పల శ్రీనివాసరెడ్డి (కప్పలవారిపాలెం)

ఆర్ఎంపీలే దిక్కు



రోగం వస్తే ఆర్ఎంపీలే దిక్కవుతున్నారు. కనీసం ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన వారు ఎవరూ ఇక్కడకు రారు. మా గ్రామస్తులు చేసిన పాపం ఏమిటో అర్థం కావడం లేదు.ఇంత దారుణంగా ఎక్కడా లేదు. ప్రతి ఇంట్లో ఒకరిద్దరికి జ్వరం వచ్చి బాధపడుతున్నారు. మా ఇంట్లో ఇద్దరు జ్వరంతో ఉన్నారు.

– దొంతిబోయిన పోలిరెడ్డి (కప్పలవారిపాలెం)

పెద్దింటమ్మకు విశేష పూజలు


ప్రత్యేక అలంకరణలో పెద్దింటమ్మ అమ్మవారు

కర్లపాలెం: గ్రామదేవత పెద్దింటమ్మ అమ్మవారికి ఆదివారం భక్తులు విశేష పూజలు చేశారు. మండల పరిధిలోని అమ్మవారి భక్తులు ఉదయం ఆలయానికి చేరుకుని ప్రదక్షిణలు చేసి పూలమాలలతో అమ్మవారిని అలంకరించారు. పసుపు కుంకుమలతో పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మండల కేంద్రం కర్లపాలెం సెంటర్‌లో ఉన్న వీరభద్రస్వామి సమేత కాళికాంబ ఆలయంలో ఇందిరానగర్ గ్రామంలోని ఆదిశేషుడి ఆలయంలో గణపవరం గ్రామంలోని ఉర్లమ్మ ఆలయంలో, శీలవద్ద, నల్లమోతువారిపాలెం గ్రామంలోని లలితా త్రిపుర సుందరి, పెద్దింటమ్మ ఆలయంలో బుద్దాం గ్రామంలోని పల్లాలమ్మ ఆలయంలో యాజలి గ్రామంలోని పుట్లలమ్మ ఆలయంలో పాతనందాయపాలెం గ్రామంలోని పోలేరమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా రెడెంకమ్మ అమ్మవారి కొలుపులు



ఏట్రవారిపాలెం(కర్లపాలెం): ఏట్రవారి వంశస్తుల కులదేవత రెడెంకమ్మ అమ్మవారి కొలుపులు ఆదివారం ఘనంగా జరిగాయి. అమ్మవారి కొలుపులలో భాగంగా ఏట్రవారి వంశస్తులు శనివారం అమ్మవారి ప్రతిమలను బాపట్ల సూర్యలంకలోని సముద్రతీరానికి తీసుకువెళ్ళి పుణ్యస్నానాలు చేయించారు. అనంతరం అమ్మవారి ప్రతిమలను గ్రామంలోకి తీసుకువచ్చి మేళతాళాలు, మంగళవాయిద్యాలతో పుర వీధులలో ఊరేగించారు. ఆదివారం భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద పొంగళ్ళు చేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

పిట్టలవానిపాలెం: మండలంలోని పిట్టువానిపాలెంలో పేకాట ఆడుతున్న 16మందిని పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఎస్ఐ చెన్నకేశవులు కథనం ప్రకారం పేకాట ఆడుతున్నారన్న ముందస్తు సమాచారంతో ఈ దాడి చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.5200 నగదును స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా మద్యం తాగి ద్విచక్రవాహనం నడుపుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా వారికి మూడు రోజు, ఐదురోజులు జైలు శిక్షతోపాటు అపరాధరుసుం విధించినట్లు ఎస్ఐ చెన్నకేశవులు తెలిపారు.

రుణ దరఖాస్తుదారుల సమావేశం వాయిదా

బాపట్ల: పురపాలక సంఘం పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాలు కోసం దరఖాస్తు చేసుకున్నవారికి సోమవారం నిర్వహించే సమావేశం వాయిదా పడినట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు తెలిపారు. ఈ సమావేశం 23వతేదికి వాయిదా వేసినట్లు తెలిపారు. దరఖాస్తుదారులు ఈవిషయాన్ని గమనించాలని సూచించారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

యాజలి(కర్లపాలెం): పాల ఉత్పత్తిదారులను ప్రోత్సహించేందుకు సంఘం డెయిరీ బోనస్ అందజేస్తున్నారని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, యాజలి సర్పంచి గుండ్రెడ్డి శివ తెలిపారు. యాజలి పాల కేంద్రం వద్ద ఆదివారం పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేశారు. శివ మాట్లాడుతూ రైతులు మేలు జాతి పశువులను మేపటం ద్వారా అధికంగా పాల ఉత్పత్తి చేసి ఆదాయం పొందాలని సూచించారు. సంఘం డైరీ డైరక్టర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యాజలి సొసైటీ పరిధిలోని 145 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.4,02,500, యాజలి పాల కేంద్రం పరిధిలోని 89 పాల ఉత్పత్తిదారులకు రూ.2,64,500లు బోనస్‌గా పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో యాజలి నీటి సంఘం అధ్యక్షుడు పసుపులేటి సుబ్బారావు, సంఘం డెయిరీ మేనేజర్ వెంకటరమణ, సూపర్‌వైజర్ సందీప్ కృష్ణ, పాల కేంద్రం అధ్యక్షుడు శ్రీనివాసరావు, రైతులు మల్లేశ్వరరావు, మన్మధరావు, నందిపాటి సుబ్బారావు, పాల్గొన్నారు.


పాల ఉత్పత్తిదారులకు బోనస్ అందజేస్తున్న యాజలి సర్పంచి గుండ్రెడ్డి శివ

రేపు మండల పరిషత్ కార్యాలయంలో క్రెడిట్ క్యాంపు

కర్లపాలెం: స్వయం ఉపాధి పథకంలో భాగంగా 2017–18 సంవత్సరానికి గాను వివిధ కార్పొరేషన్‌ల ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీలకు 22వ తేదీన క్రెడిట్ క్యాంపు నిర్వహిస్తామని ఇన్‌చార్జ్ ఎంపీడీవో పీడీఎస్ శరత్‌బాబు ఆదివారం ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో క్రెడిట్ క్యాంపు జరిగుతుందని గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు క్రెడిట్ క్యాంపుకు వచ్చేటప్పుడు తమ రేషన్, ఆధార్, కులధ్రువీకరణ పత్రాలు తీసుకురావాల్సిందిగా శరత్‌బాబు కోరారు. మొత్తం 213 యూనిట్లకు క్రెడిట్ క్యాంపు జరుగుతుందని శరత్‌బాబు తెలియజేశారు.

ముగిసిన ఎన్ఐఓఎస్ పరీక్ష



సంగుపాలెం(పిట్టలవానిపాలెం): మండలంలోని సగుపాలెం గ్రామంలోని వయోజన విద్యా కేంద్రంలో వయోజనులకు ఆదివారం ఎన్ఐఓఎస్ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్ బసవకుమారి మాట్లాడుతూ వయోజనులకు పరీక్షను నిర్వహించి ఉత్తీర్ణులైనవారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ సర్టిఫికెట్‌లతో ఉన్నత చదువులు చదువుకోవచ్చని సూచించారు.

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం నిర్వహిస్తారు.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ జరుగుతుంది.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్రహోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసి వేస్తారు.

– ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంగుళూరు (లగ్జరీ) సాయంత్రం 6.00గంటలు .సీట్లు 29 ఖాళీ. గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 9.45 గంటలు. సీట్లు 36 ఖాళీ. గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 8.15 గంటలు.సీట్లు 31 ఖాళీ, గుంటూరు నుంచి హైదరాబాద్‌కు. (గరుడ) రాత్రి 10.45 గంటలు. సీట్లు 42 ఖాళీ, గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 10.45 గంటలు .సీట్లు 36 ఖాళీ, గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 11.15 గంటలు సీట్లు 41 ఖాళీ, గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ)రాత్రి 8.30 గంటలు.సీట్లు 34 ఖాళీ, గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ)రాత్రి 10.30 గంటలు.సీట్లు 33 ఖాళీ, గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ)సాయంత్రం 6.45 గంటలు.సీట్లు 33 ఖాళీ, గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు.సీట్లు 33 ఖాళీ, గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ)రాత్రి 9.45 గంటలు.సీట్లు 27 ఖాళీ. గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 10.15 గంటలు. సీట్లు 33 ఖాళీ.

–పాతగుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	15.50	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.55	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	19.25	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	09.55	బుధవారం మినహా అన్ని రోజులు

సాగర్ నీటిమట్టం వివరాలు



విజయపురిసౌత్ : నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం ఆదివారం 500.30 అడుగుల వద్ద ఉంది. ఇది 115.7846 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి ఎస్‌ఎల్‌బీసీకి 558, లాసెస్‌కు 147 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 705 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నుంచి సాగర్‌జలాశయానికి 705 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 781.00 అడుగుల వద్ద ఉంది. ఇది 20.7450 టీఎంసీలకు సమానం.

సాగునీటి సమాచారం

దుగ్గిరాల : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద ఆదివారం 5,523 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 2,020 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్ కాల్వకు 1,001, తూర్పు కాల్వకు 542, పశ్చిమ కాల్వకు 257, నిజాంపట్నం కాలువకు 395, హై లెవల్ చానల్‌కు 250 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖాధికారులు తెలిపారు.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	48	దోస	17
వంకాయ	30	సొర	8
బెండ	20	పొట్ల	14
మిర్చి	26	పెద్ద చిక్కుళ్ళు	34
కాకర	24	చామ	30
బీర	20	బీట్‌రూట్	25
క్యాబేజి	15	కీర	20
క్యారెట్	49	ఫ్రెంచిబీన్స్	60
దొండ	24	క్యాప్సికం	48
బంగాళదుంప	16	ములక్కాయ ఒకటి	7
ఉల్లిపాయలు	22	అల్లం	70
గోరుచిక్కుళ్ల	24		

– కొరిటెపాడు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	94, 102, 113
చికెన్ విత్ స్కిన్	182
చికెన్ స్కిన్‌లెస్	192

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

28.2°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు



మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2




హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

రికవరీ.. డోంట్ వర్రీ!

- దొంగతనం, దోపిడీ కేసుల నమోదు, దర్యాప్తు సీసీఎస్‌కే
- గుంటూరు అర్బన్ పరిధిలో రెండు సీసీఎస్ పోలీస్ స్టేషన్లు
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన అర్బన్ ఎస్పీ
- లా అండ్ ఆర్డర్ పోలీసులపై పెరిగిన పని భారం నేపథ్యంలో నిర్ణయం


అర్బన్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న సీసీఎస్ పోలీసు స్టేషన్

సాక్షి, గుంటూరు :

దొంగతనం, దోపిడీ, చైన్‌స్నాచింగ్‌లు జరిగితే ఆ సొత్తు పూర్తిగా రికవరీ కాదనేది బాధితు లందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. సొత్తు రికవరీ అయినా కొందరు పోలీసు అధికారులు అందులో కొంత నొక్కేసి బాధితులకు ఇవ్వడం పరిపాటిగా మారింది. అనేక సార్లు ఉన్నతాధికారులు వీరిపై చర్యలు తీసుకున్నా ఇంకా అక్కడక్కడ ఇలాంటి వ్యవహారాలు జరుగుతూనే ఉన్నాయి. అంతే కాకుండా రాజధాని ప్రకటన నుంచి గుంటూరు అర్బన్ జిల్లా పరిధిలో అన్ని పోలీసు స్టేషన్లు బిజీబిజీగా మారిపోయాయి. దొంగతనం, దోపిడీ, చైన్ స్నాచింగ్‌లతోపాటు, ఆందోళనలు, బందోబస్తులు పూర్తి స్థాయిలో పెరిగిపోవడంతో పని భారంతో అల్లాడిపోతున్నారు. దీనికి తోడు సిబ్బంది కొరత ఉండటం కూడా ఓ కారణంగా చెప్పవచ్చు. దీన్ని దృష్టిలో ఉంచుకుని గుంటూరు అర్బన్ జిల్లా పరిధిలో ప్రత్యేకంగా రెండు సీసీఎస్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసి అర్బన్ జిల్లా పరిధిలో ఉన్న 16 పోలీసు స్టేషన్లకు సంబంధించి దొంగతనం, దోపిడీ, చైన్ స్నాచింగ్ వంటి కేసులన్నింటిని సీసీఎస్ పోలీసులకు అప్పగించేందుకు పోలీసు ఉన్నతాధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు.

వివరాల్లోకి వెళితే... గుంటూరు అర్బన్ జిల్లా పరిధిలో 16 లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్లు ఉన్నాయి. రాజధాని ప్రకటన నుంచి అర్బన్ పరిధిలో వీవీపీ, వీవీఐపీల తాకిడి అధికంగా ఉండటంతో పాటు సభలు, సమావేశాలు, ఆందోళన కార్యక్రమాలకు బందోబస్తు నిర్వహించడమే వీరికి సరిపోతోంది. దీంతో మిగతా నేరాల మీద సీరియస్‌గా దృష్టి సారించలేని పరిస్థితి. గతంలో గుంటూరు అర్బన్ ఎస్పీగా పని చేసిన రాజేష్‌కుమార్ అప్పట్లో గుంటూరు నగరంలో మరో నాలుగు పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన విషయం తెలిసిందే. అయితే అది ఇంత వరకు కార్యరూపం దాల్చకపోవడంతో ప్రస్తుత ఎస్పీ విజయారావు సీసీఎస్ పోలీసు స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసం సైతం గుంటూరు అర్బన్ జిల్లా పరిధిలో ఉండటంతో రోజుకొక సీఎం.. సీఎం నివాసం వద్ద బందోబస్తు నిర్వహించాల్సి వస్తోంది. ప్రస్తుతం ఉన్న సీసీఎస్‌కు ప్రత్యేకమైన కేసులు అప్పగించి నూతనంగా ఏర్పాటు చేసే సీసీఎస్ పోలీసు స్టేషన్లకు దొంగతనాలు, దోపిడీలు, చైన్ స్నాచింగ్ కేసుల నమోదు, దర్యాప్తు బాధ్యతలను అప్పగించాలని పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

రికవరీ వేగవంతం చేసేందుకు..

అర్బన్ జిల్లా పరిధిలో ఉన్న 16 పోలీసు స్టేషన్లలో ఎనిమిదింటికి ఒకటి చొప్పున రెండు సీసీఎస్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఒక్కో స్టేషన్‌కు ఒక డీఎస్పీ, ముగ్గురు సీఐలు, ఐదుగురు ఎస్సైలతోపాటు, సిబ్బందిని నియమించాలని కోరారు. పని ఒత్తిడి దృష్ట్యా సీసీఎస్ పోలీసు స్టేషన్లకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలంటూ ప్రభుత్వానికి తెలిపారు. దీని వల్ల రికవరీలు వేగవంతం చేసే అవకాశం ఉంటుందని ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు.

పని భారం తగ్గించేందుకే..



గుంటూరు అర్బన్ జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్ పోలీసులపై పని భారం విపరీతంగా పెరిగిపోయింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని అర్బన్ జిల్లా పరిధిలో జరుగుతున్న దొంగతనాలు, దోపిడీలు, చైన్ స్నాచింగ్‌లపై కేసులు నమోదుతోపాటు, దర్యాప్తు బాధ్యతలు చేపట్టేందుకు రెండు సీసీఎస్ పోలీసు స్టేషన్ల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలంటూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ప్రస్తుతం ఉన్న సీసీఎస్‌ను స్పెషల్ కేసులకు వినియోగించుకుంటూ కొత్తగా ఏర్పడే స్టేషన్ల ద్వారా దొంగ సొత్తు రికవరీని వేగవంతం చేసేందుకు ఈ ప్రతిపాదనలు పంపాం.

– విజయరావు, అర్బన్ ఎస్పీ

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి


ఘటనా స్థలిలో చిట్టిబాబు మృతదేహం

రేపల్లె రూరల్ : గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలోని ఎంసీపీ ఎదురు రహదారిపై చోటు చేసుకుంది. ఎస్సై ఆర్.రవీంద్రారెడ్డి కథనం ప్రకారం ఉప్పూడి గ్రామానికి చెందిన కనపర్తి చిట్టిబాబు (40) పెనుమూడి శివాలయంలో నైట్ వాచ్‌మెన్‌గా పని చేస్తుంటాడు. శనివారం అర్ధరాత్రి సమయంలో ఎంసీపీ ఎదుట రహదారి వైపు వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

బావిలో పడి వ్యక్తి దుర్మరణం

నరసరావుపేట రూరల్ : మతి స్థిమితం లేని వ్యక్తి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన ఘటన మండలంలోని ఇస్సప్పాలెం గ్రామంలో చోటు చేసుకుంది. రూరల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కాల కోటేశ్వరరావు ఏడాదిన్నర కాలంగా అనారోగ్యంతో మతి స్థిమితం కోల్పోయి పిచ్చిగా ప్రవర్తిస్తూ పొలాల వెంట తిరుగుతున్నాడు. శనివారం ఇంటి నుంచి బయటకు వెళ్ళిన కోటేశ్వరరావు రాత్రికి తిరిగి రాలేదు. ఆదివారం ఉదయం గ్రామంలోని బృందావన కాలనీ సమీపంలోని బావిలో శవమై కనిపించాడు. అతని భార్య శివమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై ఏవీ బ్రహ్మం తెలిపారు.

600 లీటర్ల బెల్లం ఊట స్వాధీనం

జడపల్లిమోటు తండాలో సారా తయారీ బట్టీ ధ్వంసం


బట్టీలను ధ్వంసం చేసి బిందెల్లో ఉన్న బెల్లం ఊటను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

అచ్చంపేట (పెద కూరపాడు) : సారా తయారీకి వినియోగించేందుకు సిద్ధం చేసిన 600 లీటర్ల బెల్లం ఊటను అచ్చంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన మండలంలోని మాదిపాడు పంచాయతీ పరిధి జడపల్లిమోటు తండాలో ఆదివారం చోటు చేసుకుంది. సత్తెనపల్లి సీఐ బి.కోటేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తండాలో బట్టీలు పెట్టి సారా కాస్తున్నారని సమాచారం అందడంతో సిబ్బందితో దాడి చేశారు. అయితే, బట్టీ నిర్వాహకులు పరారయ్యారని, 600 లీటర్ల బెల్లం ఊటను స్వాధీనం చేసుకుని బట్టీని ధ్వంసం చేశామని సీఐ చెప్పారు.

గ్రంథాలయ ఉద్యోగిని ఆత్మహత్య


మృతురాలు కుమారి

నాదెండ్ల (చిలకలూరిపేట) : కడుపు నొప్పి తాళలేక గ్రంథాలయ ఉద్యోగిని ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన మండలంలోని గణపవరం గ్రామం రాజీవ్‌గాంధీ కాలనీలో చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ప్రతిఘంటం శివకుమారి (36) చిలకలూరిపేట శాఖా గ్రంథాలయంలో అటెండర్‌గా పని చేస్తోంది. లైబ్రరీ కోర్సు పూర్తి చేసిన ఆమె ఐదేళ్ల కిందట ఉద్యోగంలో చేరింది. భర్త దిగాల వీర్రాజు ఇంట్లో కిరాణా దుకాణం నడుపుతుంటాడు. ఆదివారం మధ్యాహ్నం భర్త వీర్రాజు చిలకలూరిపేటలోని ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్న రెండో కుమార్తె శ్రీయ చందనకు భోజనం క్యారేజ్ ఇచ్చేందుకు వెళ్లాడు. ఇంటికి వచ్చేసరికి భార్య శివకుమారి నట్టింట్లో దూలానికి ఉరేసుకుని కనిపించింది. ఉదయమే కడుపులో నొప్పిగా ఉందని తనతో చెప్పిందని, ఇంతలోనే ఈ దారుణానికి ఒడిగడుతుందని ఊహించలేదని చెప్పాడు. దీంతో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. వీరికి ఇద్దరు కుమార్తెలు కాగా మొదటి కుమార్తె కీర్తి చందన గుంటూరులోని ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతోంది. తల్లి మృతదేహాన్ని చూసి కూతుళ్లు బోరున విలపిస్తున్న తీరు స్థానికులను కంట తడి పెట్టించింది. రూరల్ ఎస్సై పవన్ ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సహోద్యోగుల నివాళులు..

విషయం తెలుసుకున్న గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు, స్థానిక లైబ్రేరియన్ వల్లూరి వెంకటరమణ, రాష్ట్ర అధ్యక్షుడు దేవదాసు, నాయులు దయాకర్‌బాబు తదితరులు శివకుమారి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

పోలీసుల రాకతో తప్పిన ఉపద్రవం

- విద్యార్థుల దాడి విషయంలో విస్తుగొలిపే విషయాలు
- వీధి రౌడీలు, గూండాలుగా మారి పరస్పర దాడులకు సవాళ్లు


గాయపడి చికిత్స పొందుతున్న రవిశంకర్

తెనాలి రూరల్ : విద్యార్థుల పరస్పర దాడి ఘటనకు సంబంధించి పోలీసులు సకాలంలో స్పందించడంతో ఇరు వర్గాలకు ముప్పు తప్పింది. ఒకరి అంతు చూస్తామంటూ మరొకరు పరస్పర సవాళ్ల నేపథ్యంలో మారణాయుధాలతో జరిగిన దాడిలో ఖాకీల రాకతో ప్రాణ నష్టం తప్పింది. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులకు విస్తుగొలిపే విషయాలు తెలిసినట్టు సమాచారం. తెనాలి మండలం సోమసుందరపాలెం నుంచి తెల్లప్రోలు వెళ్లే డొంక రోడ్డులో రెండు ప్రైవేటు యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు మారణాయుధాలు, బ్యాట్‌లు, కర్రలతో పరస్పర దాడులకు దిగడం, అందులో పట్టణానికి చెందిన విద్యార్థి రవిశంకర్ కత్తి పోట్లకు గురై తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు విచారణను వేగవంతం చేశారు. అమృతలూరు మండలం కూచిపూడికి చెందిన హర్షిత్ తాడేపల్లి సమీపంలోని ఓ యూనివర్సిటీలో చదువుతున్నాడు. ఇతనికి అదే యూనివర్సిటీలో చదివే విజయవాడ ప్రాంతానికి చెందిన మరి కొందరు విద్యార్థులకు గతంలో ఘర్షణ జరిగింది. ఇదే విషయమై తాడేపల్లి పోలీస్ స్టేషన్‌కు గతంలో ఫిర్యాదు అందినట్టు తెలిసింది. ఈ క్రమంలో రెండు వర్గాలుగా ఏర్పడ్డారు. హర్షిత్ తనకు స్నేహితులైన తెనాలి ప్రాంతానికే చెందిన తెనాలి–గుంటూరు రహదారిలోని మరో యూనివర్సిటీకి చెందిన విద్యార్థుల (తన పాత మిత్రుల) కు తమ యూనివర్సిటీలో జరిగిన ఘర్షణ గురించి చెప్పాడు. దీంతో ఫేస్ బుక్, వాట్సాప్ వంటి సోషల్ మీడియాలో పరస్పర హెచ్చరికలతో కూడిన మెసేజ్‌లు పెట్టుకోవడం, సవాళ్లు విసురుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి రెండు వర్గాలు కలుసుకుని ఎవరిది పైచేయో తేల్చుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు తెనాలి పట్టణంలోని ఏ1–ఏ1 రోడ్డును వేదికగా చేసుకున్నారు. అదే సమయంలో అటుగా పోలీసులు రావడంతో సోమసుందరపాలెం – తెల్లప్రోలు డొంక రోడ్డుకు వెళ్లారు. విజయవాడ నుంచి ఒక కారు, ఐదు మోటారు సైకిళ్లపై సుమారు 15 మంది వచ్చినట్టు సమాచారం. వీరు తమ వెంట మారణాయుధాలు, బ్యాట్‌లు, కర్రలతో మెరుపుదాడి చేసేందుకు ఉపక్రమించారు. దీంతో షాక్ తిన్న హర్షిత్, అతని స్నేహితులు వారిని నిలువరించలేకపోయారు. పోలీసుల రాకతో విజయవాడ నుంచి వచ్చిన వారు పలాయనం చిత్తగించారు. దాడిలో హర్షిత్ స్నేహితుడు రవిశంకర్ తీవ్ర గాయాల పాలయ్యాడు. అతన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు, అక్కడ నుంచి గుంటూరుకు పంపారు. ఘటన జరిగిన ప్రదేశంలో పోలీసులు అదుపులోకి తీసుకున్న ఇద్దరు యువకులు.. హర్షిత్, రవిశంకర్‌లకు స్నేహితులుగా పోలీసు విచారణలో తేలింది. ఘటనా స్థలంలో ఉన్న రెండు బైక్‌లను స్టేషన్‌కు తరలించారు. కాగా, దాడిలో కీలక వ్యక్తి నర్సరావుపేట ప్రాంతానికి చెందిన కడియాల మణికుమార్, మరో విద్యార్థి గోపీకృష్ణను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్టు సమాచారం.

యువతితో ఛాటింగ్ నేపథ్యంలోనే..?

తాడేపల్లి సమీపంలోని యూనివర్సిటీకి చెందిన యువతితో ఛాటింగ్ నేపథ్యంలోనే హర్షిత్, నర్సరావుపేట ప్రాంతానికి చెందిన మరో విద్యార్థికి ఘర్షణ జరిగినట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. అది వర్గాలుగా విడిపోయి పరస్పర దాడులు, హత్యాయత్నం వరకు దారి తీసినట్టు తెలిసింది. ప్రశాంతమైన తెనాలిలో సంచలనం రేకెత్తించిన ఈ ఘటనపై పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. హర్షిత్‌ను వెంట బెట్టుకుని అతను చదివే యూనివర్సిటీకి, వడ్డేశ్వరం, తాడేపల్లి, విజయవాడ ప్రాంతాలకు పోలీసులు వెళ్లారు. దాడి చేసి పరారైన వారి వివరాల కోసం ప్రయత్నించినట్టు సమాచారం.

నటరాజుకు నాట్య నివేదన

ఆకట్టుకున్న బృంద నాట్యం





శివపూజకు సిరిసిరిమువ్వలు చిగురించాయి. కూచిపూడి వైభవాన్ని తమ నాట్య విలాసంతో కళ్లముందుంచాయి. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, ఎస్ ఫైన్ ఆర్ట్స్ సంయుక్త నిర్వహణలో దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వర రావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో ఆదివారం జరిగిన 'శివ ధృమము' నృత్యరూపకం కూచిపూడి నాట్యవైభవాన్ని చాటింది. నాట్యాచార్యులు మురుమళ్ల సురేంద్రనాథ్ నృత్య దర్శకత్వంలో ప్రదర్శించిన ఈ రూపకం కైలాసాన్ని కళ్లముందు ఆవిష్కరించింది. కైలాసాన పార్వతీ పరమేశ్వరులు శివతాండవం చేయడం, పరవశంలో శివుడి కాలికి ఉన్న మువ్వ జారి భూమిపై పడటం, ఆది కూచిపూడి గ్రామంగా మారటం, ఆ ప్రాంతంలో సిద్ధేంద్రయోగి నాట్యానికి ఊపిరిపోయడం, భగవదత్తమైన కళ కారులు భాగవతులుగా మారడం, పరమ భాగవతోత్తముడు త్యాగరాజస్వామి వద్ద భాగవతులు శ్రీకృష్ణ తత్వాన్ని వివరిస్తూ నృత్య ప్రదర్శన చేయడం, కళాకారుల కోరిక మేరకు త్యాగయ్య తనకు ఇష్టమైన ఆనందభైరవి రాగాన్ని కూచిపూడి భాగవతులకు ఇచ్చివేయడం, భామా కలాపం, సత్యభామ విరహం, అష్టవిధ నాయికల నృత్య సంప్రదాయం, చిన్న గ్రామంలో పుట్టిన కూచిపూడి నాట్యకళ విశ్వవ్యాప్తం వరకూ సాగడంతో ఈ నృత్యరూపకం ముగుస్తుంది. కూచిపూడి నాట్య సంప్రదాయాన్ని పాటిస్తూ సూత్రధారులు కథను ప్రారంభించడంతో రూపకం ప్రారంభమవుతుంది. గురువుగా సురేంద్రనాథ్, శివుడిగా లోహిత, పార్వతిగా అంజని, త్యాగరాజస్వామిగా ప్రసాదరావు, నర్తకీమణులుగా చాతుర్య, అక్షర, రాజ్యలక్ష్మి, వాత్సల్య నృత్యాన్ని అభినయించారు. దీనికి రచన దండిభొట్ల వెంకట నారాయణమూర్తి, సంగీతం దండిభొట్ల శ్రీనివాస్ వెంకటశాస్త్రి అందించగా, కార్యక్రమాలను సంగీత కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరాజన్ ప్రారంభించారు. కళాశాల మృదంగం విద్వాంసుడు విజయకుమార్ కార్యక్రమాలను నిర్వహించారు.

– విజయవాడ కల్చరల్



ఓ చెలి.. కోపమా..

పల్లవసేవ రాష్ట్ర అధ్యక్షుడిగా శివరామ్



పెనమలూరు : రాష్ట్ర పల్లవసేవ అధ్యక్షుడిగా తాడిగడప గ్రామానికి చెందిన నాగిడి శివరామ్‌ను నియమించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో ఆ వివరాలు తెలిపారు. ఇటీవల భీమవరంలో జరిగిన రాష్ట్ర సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని వివరించారు. ప్రధాన కార్యదర్శిగా పశ్చిమగోదావరి జిల్లా వారితిప్ప గ్రామానికి చెందిన వర్రే నాగరాజును, వివిధ జిల్లాలకు చెందిన మరో 9 మంది కార్యవర్గ సభ్యులను నియమించారని తెలిపారు. అగ్నికుల క్షత్రియులను సంఘటితం చేసి హక్కుల కోసం పోరాడతామని, వచ్చేనెల నుంచి జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటుచేసి కార్యవర్గాలు ఎన్నుకుని, సంఘాన్ని బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

భూ బకాసురులు



ఆలయానికి చెందిన భూమిని తవ్వి చెరువులా మార్చిన దృశ్యం



శిథిలావస్థకు చేరిన ఈ ఆలయం అక్రమ తవ్వకాలతో కూలిపోయే పరిస్థితికి చేరింది

జానెడు జాగా కనిపిస్తే చాలు.. గుడిని, గుడిలో లింగాన్ని కూడా మింగేస్తున్నారు కొందరు టీడీపీ నాయకులు. గుంటూరు రూరల్ మండలంలోని గోరంట్ల గ్రామంలో ఇద్దరు అధికార పార్టీ నాయకులు కోటి రూపాయలు విలువచేసే ఆలయ భూములు దోచుకోవడంతో పాటు అడ్డగోలుగా మట్టిని తవ్వేయడం చర్చనీయాంశమైంది. భూమిని అక్రమంగా తవ్వుకున్న ఓ టీడీపీ నేత.. మరో నేతకు దానిని అమ్ముకోవడం వివాదంగా మారింది.

- గోరంట్లలో టీడీపీ నేతల స్వాహాపర్వం
- కోటి విలువచేసే భూమి కబ్జా
- రాత్రికిరాత్రే తవ్వకాలు
- టీడీపీ నేతల సంస్థలకు మట్టి విక్రయం

గుంటూరు రూరల్ : గుంటూరు రూరల్ మండలంలోని గోరంట్ల గ్రామంలో సర్వే నంబర్ 508, 513, 514, 515లో సుమారు 1,500 గజాల స్థలాన్ని 2006లో కల్పతరువు–2 వెంచర్ నిర్వాహకులు నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి అప్పగించారు. అందులో అప్పట్లో గ్రామానికి చెందిన ప్రజలు వినాయకుడు, కనకదుర్గమ్మ ఆలయం నిర్మించుకుని పూజలు చేసేవారు. కాలక్రమంలో గ్రామ శివారుల్లో ఉండే గుడి ఆలనాపాలన కరువైంది. అటువైపు ఎవరూ రాకపోవడంతో ప్రభుత్వానికి చెందిన భూమిపై స్థానిక టీడీపీ నేతల కన్ను పడింది. ఇంకేముంది రాత్రికిరాత్రే భారీ పొక్లెయిన్లు తెచ్చి గుడి చుట్టూ ఉన్న ఆలయ భూమిని సుమారు 15 అడుగుల లోతు తవ్వేశారు. సుమారు రూ.కోటి విలువచేసే భూమిని గ్రామానికి చెందిన ఇద్దరు టీడీపీ నేతలు తవ్వుకున్నారని గ్రామస్తులంతా ముక్కున వేలేసుకుంటున్నారు. 1,500 గజాల్లో సుమారు 15 అడుగుల లోతు చెరువును తలపించేలా తవ్వేశారు. మట్టిని టీడీపీ నేతకు చెందిన సంస్థకు విక్రయించారు. ఈ తవ్వకం వల్ల ఆలయం పట్టులేక ఒరిగి పడిపోయే స్థితికి చేరుకుంది. ఇంతా జరుగుతున్నా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవకపోవడం విచారకరమని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

మామూళ్ల మత్తులో..

రెవెన్యూ అధికారులుఈ అక్రమ తవ్వకాల్లో టీడీపీ నేతలతో కలిసి కుమ్మక్కవుతున్నారని గ్రామంలో ప్రచారం జరుగుతోంది. ఇలాగే, గ్రామంలోని పలుచోట్ల ప్రభుత్వ భూములు ఆ ఇద్దరు నాయకుల ఆధ్వర్యంలో తవ్వకాలు సాగించారని సమాచారం. ప్రభుత్వ భూములు ఎక్కడ ఉంటే అక్కడ గుట్టు చప్పుడు కాకుండా తవ్వకాలు సాగిస్తూ ప్రభుత్వానికి నష్ట కలిగిస్తున్నారని గ్రామానికి చెందిన ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి గుడిని, గుడికి చెందిన భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రాణంతీసిన సరదా

- పులిగడ్డవార్పు వద్ద నదిలో మునిగి పాలిటెక్నిక్ విద్యార్థి మృతి
- రెండుసార్లు లోతుకు వెళ్లి... మూడోసారి నీటమునిగి..



హరిప్రసాద్ మృతదేహం

పులిగడ్డ (అవనిగడ్డ) : సరదాగా స్నానానికి వెళ్లిన పాలిటెక్నిక్ విద్యార్థి నీటమునిగి మృతిచెందిన ఘటన ఆదివారం పులిగడ్డలో జరిగింది. పోలీసుల వివరాలు ప్రకారం.. ప్రకాశం జిల్లా పెదలోరవీడు మండలం కర్రోకు గ్రామానికి చెందిన తోపాటి హరిప్రసాద్ (16) దివిసీమ పాలిటెక్నిక్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అవనిగడ్డలోని కొత్తపేట రోడ్డులో ఉన్న బీసీ కళాశాల విద్యార్థుల వసతీ గృహంలో ఉంటున్నాడు. తన స్నేహితులు విజయవాడకు చెందిన దిగమర్రు సాయి, అమరావతికి చెందిన గాలం వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా వెల్లటూరు మండలం చంపాడుకు చెందిన చర్ల యుగంధర్‌తో కలిసి ఆదివారం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి వెళ్లారు. తిరిగి వస్తుండగా పులిగడ్డ వార్పు వద్ద ఓఎన్‌జీసీ వేసిన కాజ్‌వే పక్కన కృష్ణానదిలో స్నానం చేయాలనుకున్నారు.

రెండుసార్లు లోతుకెళ్లి..

మిత్రులతో కలిసి స్నానానికి వెళ్లిన హరిప్రసాద్ రెండుసార్లు లోతులోకి వెళ్లి ఒడ్డుకు వచ్చాడు. మిగతా వారిని కూడా లోపలకు రమ్మన్నాడు. వారు భయపడటంతో హరిప్రసాద్ ఒక్కడే మరోసారి లోతుకు వెళ్లి స్నానం చేస్తూ అదృశ్యమయ్యాడు. మిగిలినవారు కంగారుపడి రక్షించమని కేకలు వేస్తూ రోడ్డుపైకి వచ్చారు. విషయం తెలుసుకున్న వెంటనే డీఎస్పీ ఖాదర్‌బాషా ఘటనాస్థలానికి చేరుకుని గజ ఈతగాళ్లతో గాలించారు. కొద్దిసేపటికి హరిప్రసాద్ మృతదేహం దొరకడంతో ఒడ్డుకు తీసుకొచ్చారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు ఎస్ఐ మణికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ముగ్గురు వసతీ గృహంలో చెప్పకుండానే బయటకు వచ్చినట్టు తెలిసింది.

కల్తీ పచ్చళ్లకు కేరాఫ్ మంగళగిరి

ఎన్ని కూరలు, మాంసాహారం తిన్నా తెలుగువారి భోజనంలో పచ్చడి ఉండాల్సిందే. నాలుకు స(రు)మనకపోతే జిహ్వ చావదు. ఇప్పటికీ అనేక మంది ఇంట్లో కూర వండినా తొలుత ఆవకాయ, మాగాయ, ఉసిరికాయ.. ఏదో ఒక పచ్చడితో తొలిముద్ద తినడం అల వాటు. గతంలో ప్రతి ఇంటిలో పచ్చడిని పట్టుకొనే వారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో సమయం లేక కొనుగోలు చేసి తినకతప్పడం లేదు. మంగళగిరిని కేంద్రంగా చేసుకుని పచ్చళ్ల తయారీ కంపెనీలు బూజు పట్టి, పాచి కుళ్లిపోయిన వాటిని ప్యాక్ చేసి సొమ్ము చేసుకుంటున్నా అధికారుల్లో చలనం లేదు.




ఎగుమతికి సిద్ధమైన పచ్చళ్ల డబ్బాలు (ఇన్‌సెట్‌లో) డ్రమ్ములలో బూజు పట్టిన పచ్చడి

- విజలెన్స్ తనిఖీల్లో బయటపడినా ఆగని తయారీ
- విజలెన్స్ అధికారుల రహస్య తనిఖీలు
- ఆహార కల్తీ నియంత్రణ అధికారుల నియంత్రణ శూన్యం
- అధికారుల కళ్లకు గంతలు కట్టిన మామూళ్లు

మంగళగిరి :

కల్తీ పచ్చళ్లకు తయారీ కేంద్రంగా మంగళగిరి మారింది. పట్టణంలోని సుమారు వందకు పైగా కేంద్రాలున్నాయి. వీటికి అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకపోవడం విశేషం. ఏళ్ల తరబడి జీరో వ్యాపారం కోట్లలో సాగుతోంది. గత నెలలో కొత్తపేటలోని పచ్చళ్ల తయారీ కేంద్రంపై విజలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించినప్పుడు ఒళ్లు జలదరించే వాస్తవాలు వెలుగు చూశాయి. బూజు పట్టి కుళ్లి, పాచి పట్టిన పచ్చళ్ల డ్రమ్ములు బయటపడ్డాయి. ఎక్కడ తనిఖీలు చేసినా మీడియాకు సమాచారమిచ్చి వివరాలు అందించే విజలెన్స్ అధికారులు పచ్చళ్ల కేంద్రాల్లో తనిఖీల్ని రహస్యంగా ఉంచడం వెనుక మతలబు ఏమిటో అంతుచిక్కడం లేదు. పచ్చళ్ల తయారీలో కల్తీ నూనె వాడుతున్నా చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇక ఆహార కల్తీ నియంత్రణ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విశేషం. అసలు ఎన్నింటికి అనుమతులున్నాయో అధికారులకు తెలియకపోవడం విశేషం.

మామూళ్ల మత్తులో అధికారులు

మామూళ్లు అందుతున్న కారణంగానే విజిలెన్స్, ఆహార కల్తీ నియంత్రణ శాఖల అధికారులు కన్నెత్తి చూడటం లేదు. దీంతో కేంద్రాల నిర్వాహకులు మరింత రెచ్చిపోయి కల్తీమయం చేసిన పచ్చళ్లను అమ్మి కోట్ల రూపాయిల్ని ఆర్జిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాల్ని భక్షిస్తున్నారు. పట్టణంలోని కేంద్రాల్లో తయారు చేసి వాటిని ఆటోనగర్‌లోని గోడౌన్‌లకు తరలించి అక్కడ నుంచి గుంటూరు, విజయవాడలతో పాటు అనేక జిల్లాలను ఎగుమతి చేస్తుండడం విశేషం. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి పచ్చళ్ల తయారీ కేంద్రాలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

ఏపీ పంచాయతీరాజ్ ఎంప్లాయీస్ కార్యవర్గం



నూతనంగా ఎంపికయిన రాష్ట్ర కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

గుంటూరు రూరల్ : ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ప్రభుత్వ మినిస్ట్రీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అమరావతి రాష్ట్ర నూతన కార్యవర్గం ఎంపిక నగరంలోని రెవెన్యూ భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సెప్టెంబర్ 1న నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌కు ప్రతి ఒక్కరూ తరలి రావాలని కోరారు. అనంతరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏ. వెంకటస్వామి(ప్రకాశం జిల్లా), జనరల్ సెక్రటరీగా షేక్ నబీఅహ్మద్(పశ్చిమ గోదావరి జిల్లా), అసోసియేట్ అధ్యక్షులుగా కె.ఎస్.కె. శోభారాణి (శ్రీకాకుళం జిల్లా), కె. భీమలింగేశ్వరరావు (కర్నూలు జిల్లా), ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె. శ్రీనివాసరావు(గుంటూరు జిల్లా)ను ఎంపిక చేశారు.

వీవీఐటీ అధ్యాపకులకు అవార్డులు



మెమెంటోలు అందజేస్తున్న చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్

నంబూరు (పెదకాకాని): వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఇద్దరు అధ్యాపకులకు ప్రతిష్టాత్మక ఐఈఏఈ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్స్‌ప్లోరింగ్ అడ్వాన్సెస్ ఇన్ ఇంజినీరింగ్) రిసెర్చ్ ఎక్స్‌లెన్స్–2017 లభించిందని కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. నంబూరులోని కళాశాలలో ఆదివారం జరిగిన అభినందన కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడారు. ఈసీఈ విభాగానికి చెందిన డాక్టర్ ఎం.వై. భానుమూర్తి, ఈఈఈకి చెందిన సీహెచ్.వి. సురేష్‌లు యాస్ అటానమస్ డిటెక్షన్ అండ్ సెగ్మెంటేషన్ ఆఫ్ ట్యూమర్ ఇన్ బ్రెయిన్ ఎంఆర్ఐ యూజింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో చేసిన పరిశోధనలకు ఈ అవార్డుల్ని పొందారన్నారు. బెంగుళూరుకు చెందిన ఐఈఏఈ దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలల నుంచి రిసెర్చ్ ఎక్స్‌లెన్స్ అవార్డుకు నామినేషన్లను ఆహ్వానించగా 500 నామినేషన్లు వచ్చాయన్నారు. వాటిని నలభై మందిని ఎంపిక చేశారన్నారు. ఈ పరిశోధనలతో మానవుని మెదడులోని కణితుల్ని ఎంఆర్ఐ స్కానింగ్ ద్వారా నిర్ధారణ చేయటం ఎంతో తేలికవుతుందని వివరించారు.

నేల తల్లిని వదులుకోం

- సుగాలీ రైతుల పోరు
- సర్వే చేయాలని వినతి



భూముల వద్ద ఆందోళన చేస్తున్న గిరిజనులు

బొల్లాపల్లి : తాతల కాలం నుంచి భూమిని నమ్ముకొని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఇటీవల పారెస్టు అధికారులు అటవీ శాఖ పరిధిలోకి వస్తుందని అన్యాయంగా కందకాలు తవ్వించారని మండలంలోని పలుకూరు తండాకు చెందిన సుగాలీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమిని సర్వే చేసి తమకు న్యాయం చేయాలని తహసీల్దార్‌కు శనివారం వినతి అందజేశారు. ఈ మేరకు ఆదివారం సర్వే సిబ్బంది వచ్చి భూమి హద్దులు సర్వే నిర్వహించారు. నివేదికను తహశీల్దార్‌కు అందజేస్తామని వారు తెలిపారు.

వేధిస్తున్న అటవీ అధికారులు

కనుమలచెర్వు బీటు పరిధిలోని అటవీ ప్రాంతానికి సమీపంలో పలుకూరు తండాలో సుమారు 120 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. తండాకు సమీపంలో నల్లమల అటవీ ప్రాంతానికి చెందిన భూమిని వీరంతా సాగు చేసుకుంటున్నారు. గతంలో ఆ శాఖాధికారుల నుంచి ఎలాంటి అడ్డంకులు లేవు. గత మూడు రోజుల నుంచి ఆ భూమి తమదంటూ అక్కడ కందకాలు తవ్వుతున్నారు. తమకు భూ హక్కుపై పట్టాలు ఇచ్చారని శనివారం తవ్వకాల్ని అడ్డుకున్నారు. రికార్డుల ఆధారంగా రెవెన్యూ పరిధిలోనే ఉందని పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు పరిశీలించి తరతరాలు సాగు చేసుకుంటున్న తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

గతంలో పట్టాలిచ్చారు



తాతల కాలం నుంచి మేము సాగు చేసుకుంటున్న భూమికి గతంలో పట్టాలు ఇచ్చారు. అప్పట్లో అధికారులు కూడా పరిశీలించి వెళ్లారు. అది అటవీ శాఖకు చెందిన భూమి కాదని తెల్చి చెప్పారు. ప్రస్తుతం వేధింపులకు గురి చేయడం దారుణం.

– భూక్యా మల్లేశ్వరీబాయి

అక్రమ ఆదాయానికి పర్మిట్

- వైన్స్ షాపులే బార్ అండ్ రెస్టారెంట్లుగా మార్పు
- నిబంధనలకు తూట్లు పొడుస్తున్న టీడీపీ వర్గీయులు
- అరెకరం స్థలంలో పర్మిట్ రూమ్‌లు ఏర్పాటు
- ఎక్సైజ్ సూపరింటెండెంట్ స్థాయి అధికారి ఉన్నా లెక్క చేయని నేతలు



నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వైన్స్‌లోని పర్మిట్ రూమ్

నరసరావుపేట : అధికారం చేతిలో ఉందని టీడీపీ నేతలు నిబంధనలు గాలిలో కలిపేస్తున్నారు. ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే మద్యం షాపుల్ని నియంత్రిస్తామంటూ వాగ్దానం చేసిన నేతలు ఇప్పుడు మద్యం దుకాణాల్ని బాహాటంగా ఏర్పాటు చేస్తున్నారు. ప్రజల్ని మద్యానికి బానిసలుగా చేసి లక్షలకు లక్షలు దండుకుంటున్నారు. ఎక్సైజు సూపరింటెండెంట్ స్థాయి అధికారి నరసరావుపేటలో ఉన్నా టీడీపీ శ్రేణుల విపరీత పోకడలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. మద్యం దుకాణాల కంటే రెట్టింపు లైసెన్స్ ఫీజులు చెల్లించిన బార్ అండ్ రెస్టారెంట్ యజమానులు వైన్స్ షాపుల దెబ్బకి కుదేలవుతున్నారు.

ఆవరణలో పర్మిట్ రూముల ఏర్పాలు

పట్టణంలోని మద్యం దుకాణాలు బార్ అండ్ రెస్టారెంట్లుగా చలామణి అవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మందు బాబులు కూర్చుని తాగేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నాలుగు నెలల కిందట నిర్వహించిన లాటరీలో పట్టణంలోని షాపులు అన్నీ టీడీపీ కార్యకర్తలకే దక్కే విధంగా ముఖ్యనేత కుమారుడు వ్యవహరించాడు. వేరే వారెవరినీ దరఖాస్తు చేయనీయకుండా బెదిరించి దక్కించుకున్నారు. ఇప్పుడు వారు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.

బార్‌లను తలదన్నే ఏర్పాట్లు

ఎక్సైజు సీఐ పరిధిలో 28 మద్యం దుకాణాలు, 17 బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. బార్ యజమానులు ప్రభుత్వానికి ఏడాదికి రూ.22 లక్షలు, వైన్ షాపు యజమానులు రూ.11 లక్షల ఫీజుతో పాటు పర్మిట్‌రూమ్‌కు రూ.5లక్షల ఫీజు మాత్రమే చెల్లించాలి. దీంతో పలువురు వైన్ షాపుల మాటున అనధికారికంగా బార్‌లను నడుపుతున్నారు. నరసరావుపేట బస్టాండ్ సమీపంలో టీడీపీ కార్యకర్తలు నూతనంగా ఏర్పాటుచేస్తున్న వైన్ షాపు తీరును చూస్తూ ఆశ్చర్యం కలగక మానదు. ఇది వైన్ షాపా, బార్ అండ్ రెస్టారెంటా ? అని పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. దాని పక్కనే ఉన్న రెండు బార్ అండ్ రెస్టారెంట్లకు మించి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే వినుకొండరోడ్డులోని శ్రీనివాస గిరిజన కాలనీకి పక్కన షాపుని, జొన్నలగడ్డ రోడ్డులోని జంక్షన్ వద్ద షాపుని రెండేళ్ల నుంచి బార్‌లను మించిన స్థలంలో నిర్వహిస్తున్నారు. వాస్తవానికి పర్మిట్ రూమ్ 15 అడుగుల వెడల్పు, పొడవు సైజులో మాత్రమే ఉండాలి. కానీ ఇవి సుమారు 50సెంట్ల స్థలంలో నడుస్తూ బార్‌లను తలపిస్తున్నాయి.

WONDER KID

వారెవ్వా.. హాసిని



మూడంకెల సంఖ్యల్లో 150 వరకూ వర్గాలు, వివిధ సంఖ్యలకు వర్గమూలాలు, మ్యాజిక్ స్క్వేర్స్ నింపడం, రసాయన శాస్త్రంలోని మూలకాల పేర్లు- కాన్ఫిగరేషన్, పుట్టిన సంవత్సరం-నెల-తేదీ ఆధారంగా వారం చెబుతూ అసమాన ప్రతిభ కనబరుస్తోంది హాసిని. సీతారామపురానికి చెందిన ఏడేళ్ల చిన్నారి మున్నంగి హాసిని గణితం, రసాయనశాస్త్రం, జనరల్ నాలెడ్జిలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది. ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం హాసిని గణిత ప్రదర్శన నిర్వహించారు. దేశాలు, రాష్ట్రాలు, వాటి రాజధానుల పేర్లను తడముకోకుండా చెప్పింది. ఈ ప్రదర్శనకు హాజరైన జాయింట్ పోలీస్ కమిషనర్ రమణకుమార్ చిన్నారి ప్రతిభను పరీక్షించారు. ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఆమె జ్ఞాపకశక్తిని ప్రశంసించి దుశ్శాలువాతో సత్కరించారు. నాలుగు సింహాల స్తూపాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో తరగతి చదువుతున్న హాసిని క్లిష్టమైన గణిత ప్రక్రియలు చేయడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉమాశంకర్ కుమార్తె హాసిని ప్రతిభావంతురాలు కావడం గర్వకారణమన్నారు. ఏసీపీ కంచి శ్రీనివాసరావు, సీఐలు పవన్‌కుమార్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు. – గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్)



జాయింట్ కమిషనర్ రమణకుమార్ సమక్షంలో ప్రతిభ కనబరుస్తున్న హాసిని

లహరి గుడివాడ.. తెలుగు రంగస్థలంపై కొత్త వెలుగు. కళలంటేనే ఆమడదూరం పరిగెడుతున్న యువతకు ఆదర్శంగా నిలుస్తూ.. ఒకే పరిషత్ పోటీల్లో మూడు, నాలుగు ప్రదర్శనలు, ఒకేరోజు వేర్వేరుచోట్ల రెండేసి నాటికల్లో నటిస్తూ బిజీగా ఉన్న ఆర్టిస్టు. మెకానికల్ ఇంజినీరింగ్ చేసినా, ఉద్యోగం కోసం పర్యాటకంలో పీజీ చదివినా జీవితం యాంత్రికంగా ఉండాలనుకోలేదు. సహజసిద్ధమైన సృజనను మెరుగుపరుచుకుని బుల్లితెరపై రాణించారు. అక్కడే స్థిరపడదలచుకోలేదు. రంగస్థలంపై అరంగేట్రం చేసి, నాటకకళకు అంతకిమయ్యారు. ఇటీవల తెనాలిలో అవయవదానంపై ప్రదర్శించిన 'గుప్పెడంత గుండెలో'లో నటించిన లహరి, 'సాక్షి'తో మాట్లాడారు. ఆవిశేషాలు ఆమె మాటల్లోనే.. – తెనాలి



'రంగస్థలం'కు నవీనకాంతి

లహరి గుడివాడ

INTERVIEW

సృజనపై అభిరుచితోనే అరంగేట్రం

మాది గుంటూరు. నాన్న శ్రీనివాసరావు వ్యాపారి. అమ్మ మాధవీలత ఎయిడెడ్ కాలేజీలో హిందీ అధ్యాపకురాలు. 2010లో బీటెక్ పూర్తిచేశాక, టూరిజంలో పీజీ చేశాను. కొద్దికాలమే ఉద్యోగం చేసినా మనసుకు సరిపడలేదు. అప్పుడే వివాహమైంది. మావారు రమేష్ ఫొటోగ్రాఫర్. ఒకసారి జెమినీలో 'దామిని' సీరియల్ షూటింగ్ గుంటూరులో ఆరంభించారు. ఆడిషన్‌కు వెళ్లిన నేను అనుకోకుండా అందులో విలన్ క్యారెక్టర్‌కు ఎంపికయ్యాను. 90 ఎపిసోడ్ల సీరియల్‌లో 70 నటించాను. అప్పుడే నాటక దర్శకుడు నాయుడు గోపి, సీనియర్ నటి లక్ష్మి పరిచయమయ్యారు. ఆ క్రమంలో నా అడుగులు రంగస్థలంకేసి నడిచాయి.

కళలపై ఆసక్తి తోడ్పడింది

చదువుకునేప్పుడే మైమ్, మోనో యాక్షన్‌లో ప్రవేశముంది. కొన్ని థీమ్స్ నేనే అనుకుని చేస్తుండేదాన్ని. టీవీ షోలలోనూ పాల్గొన్నాను. 2009లో ఇంజినీరింగ్‌లో ఉండగా జాతీయస్థాయిలో మైమ్, జానపద నృత్యంలో గెలిచా.



'పాదుకాపట్టాభిషేకం'లో సీతగా..

నాయుడు గోపి, సాంబ శివరావు, రవీంద్ర రెడ్డి, గోపరాజు విజయ్, సత్యనారాయణ వంటి ప్రముఖుల నాటక సమాజాల ఆదరణ లభించింది. వరికూటి శివప్రసాద్, షఫీ దగ్గర హాస్యం, సుబ్బరాజు నుంచి పౌరాణికం నేర్చుకున్నాను.

నాటకరంగమే జీవితమైంది

అవకాశాలు వెంటనే రావడంతో నాటకరంగమే జీవితమైంది. నాలుగేళ్లుగా అనేక సాంఘిక, పౌరాణిక నాటిక/నాటకాల్లో నటించాను. రెండు నిశ్శబ్దాల మధ్య, పల్లవి-అనుపల్లవి, బ్రతకనివ్వండి, బృందావనం, అంతా మనమంచికే, గుప్పెడంత గుండెలో వంటి సాంఘికాలు, పాదుకా పట్టాభిషేకం, కవయిత్రి మొల్ల, సౌదామిని, రోషనార, మనోరంజితం, పల్నాటియుద్ధం వంటి పౌరాణిక నాటకాల్లో నటిస్తున్నా. సీత, మాంచాల పాత్రలకు మంచి పేరొచ్చింది. సాంఘిక నాటకాల్లో కామెడీ పాత్రల్లో రాణిస్తూ వచ్చిన నేను, ఇప్పుడు సీరియస్ పాత్రల్లోనూ మెప్పిస్తున్నా. విజయవాడలో 'సుమధుర' హాస్యనాటికల పోటీల్లో వరుసగా ప్రథమ బహుమతి అందుకుంటూ వస్తున్నా. 'బ్రతకనివ్వండి' నాటికలో 'ఉత్తమ నటి' అవార్డు గెలిచా. నంది నాటకోత్సవాల్లో పలు ప్రదర్శనల్లో నటించాను.

రంగస్థల ప్రదర్శనలతో సంతృప్తి

ప్రస్తుతం నాటకరంగంలో మహిళా నటీమణుల కొరత కనిపిస్తోంది. మా కజిన్ సిస్టర్ అమృతవర్షిణి, నాకు అవకాశాలు హెచ్చుగా ఉన్నాయి. ఇద్దరం ఏడాదిలో 300 రోజులు ప్రదర్శనలు చేస్తున్నాం. రంగస్థలంపై ఇప్పుడు మహిళలకు అవకాశాలు హెచ్చుగా ఉన్నాయి. పట్టుదలతో నటన నేర్చుకుని, దర్శకుడు చెప్పినట్టు నటించగలిగితే రాణిస్తారు.



వినూత్న..

రైల్

స్వచ్ఛమేవ జయతే..

విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని వివిధ రైల్వేస్టేషన్‌లలో స్వచ్ఛ ... క్రమం చేపడుతున్నారు. ఈనెల 16 నుంచి 31వ తేదీ వరకూ ఈ ... జరుగుతోంది. డీఆర్‌ఎం ఆర్.ధనుంజయులు, ఏడీఆర్‌ఎం కె.వేణు... వంటి ఉన్నతాధికారులు పాల్గొని కిందిస్థాయి అధికారులు, సిబ్బం... నింపుతున్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా స్టేషన్‌లోని 10 ప్లాట్‌ఫా... విశ్రాంతి మందిరాలు, తారాపేట టెర్మినల్ పార్శిల్ కార్యాలయాలన... చేస్తున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్‌తో పాటు డివిజన్‌వ్యాప్తంగా ... స్టేషన్‌లు, పలు రైళ్లలో ఈ కార్యక్రమం చేపట్టడమే కాకుండా ప్రయ... అవగాహన కల్పిస్తున్నారు.



విజయవాడ రైల్వేస్టేషన్‌లో అధికారులు చేపట్టిన స్వచ్ఛభారత్



ఆపరేషన్ ముస్కాన్‌లో ఓ చిన్నారిని తండ్రికి అప్పగిస్తూ..

సిబ్బ...

వేసవిలో రైలు ... తీర్చేందుకు డీ... సీనియర్ ... ర్యంలోని అ... ట్నం జిల్లా)... రించి ఉన్న... రైల్వేస్టే... పంపిణీ చేశారు. ... నేందుకు 'కై సీ...

ఇంటి నుంచి ... షన్‌లో తిరుగు... తల్లిదండ్రు... క్రమం చేపట్... కేవీ మోహనరా... బృందం ఆ... చైల్డ్‌లైన్ బ...



పినాకినీ ఎక్స్‌ప్రెస్ రజతోత్సవం సందర్భంగా ప్రత్యేక
...కలు (ఇన్‌సెట్‌లో) ప్రయాణికులతో కేక్ కటింగ్

వే

విజయవాడ రైల్వేస్టేషన్ వినూత్న కార్యక్రమాలతో మరింత పురోగతి సాధిస్తోంది. ఎప్పుడూ రద్దీగా ఉండే విజయవాడ జంక్షన్ మీదుగా రోజూ 350కిపైగా ఎక్స్‌ప్రెస్, పాసింజర్ రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. అన్ సీజన్‌లో లక్షన్నర, సీజన్‌లో రెండు లక్షల మంది ప్రయాణికులు వచ్చివెళ్తుంటారు. ఈ మేరకు ప్రయాణికులు, సిబ్బందికి ఉపయోగపడేలా, రైల్వేస్టేషన్ మరింత ప్రగతి సాధించేలా ఇక్కడి రైల్వే అధికారులు వినూత్న కార్యక్రమాలు ప్లాన్ చేస్తున్నారు. - రైల్వేస్టేషన్ (విజయవాడ)

...భారత్ కార్య
...కార్యక్రమం
...గోపాలరావు
...దిలో స్ఫూర్తి
...లు,
...ు శుభ్రం
...ఉన్న వివిధ
...ాణికులకు

పినాకినీ ఎక్స్‌ప్రెస్‌కు పుట్టినరోజు

విజయవాడ నుంచి చెన్నైకు రాకపోకలు సాగించేందుకు ఒక ఎక్స్‌ప్రెస్ రైలు కావాలన్న పలు వ్యాపార, కార్మిక సంఘాల విజ్ఞప్తి మేరకు 1992, జూలై ఒకటో తేదీన రైలు నంబరు 12711–12712 విజయవాడ–చెన్నై–విజయవాడ పినాకినీ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. అత్యంత సౌకర్యవంతమైన సీటింగ్‌తో ప్రయాణికులకు ఆహ్లాదకరమైన ప్రయాణాన్ని ఈ రైలు అందిస్తోంది. 431 కిలోమీటర్ల విజయవాడ నుంచి చెన్నైకు ప్రయాణికులను కేవలం 7 గంటల్లో చేరవేస్తోంది ఈ రైలు. ఈ రైలు రజతోత్సవాన్ని గతనెల ఒకటో తేదీన విజయవాడ రైల్వేస్టేషన్ మేనేజర్ సీహెచ్ సురేష్, ఇతర అధికారులు వైభవంగా జరిపారు. రైలును అందంగా అలంకరించడంతో పాటు ప్రయాణికులతో కేక్ కట్ చేయించి వేడుకలు చేశారు.

...ంది సేఫ్టీకి ప్రాధాన్యం

...డ్రైవర్లు, గార్డులు తదితర సిబ్బంది దాహార్తిని ...ఆర్ఎం ఆర్.ధనుంజయులు ఆదేశాల మేరకు ...డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ నహేమియా ఆధ్వ...ధికారులు, సిబ్బంది అటు దువ్వాడ (విశాఖప... నుంచి ఇటు నెల్లూరు జిల్లా తడ వరకూ విస్త... విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని వివిధ ...షన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. లస్సీ, మజ్జిగ ...అంతేకాదు.. సిబ్బంది బాగోగులు తెలుసుకు...' హో' కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఉద్యోగికి ...ఫోన్‌చేసి బాగోగులు అడిగి తెలుసుకుంటారు.

ఆపరేషన్ ముస్కాన్

...వివిధ కారణాలతో వచ్చి విజయవాడ రైల్వేస్టే...తున్న చిన్నారుల వివరాలు తెలుసుకుని వారి ...లకు చేర్చడానికి 'ఆపరేషన్ ముస్కాన్' కార్య...ారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన రైల్వే ఎస్పీ ...వు ఆదేశాల మేరకు జీఆర్పీ సీఐ జి.రత్నరాజు ...రేషన్ ముస్కాన్‌ను చేపట్టింది. రెండు నెలల్లో ...బృందం సహకారంతో పలువురు చిన్నారులను వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కలిస్తాం



ప్రయాణికుల భద్రతతో పాటు మెరుగైన సౌకర్యాల కల్పనకు మరిన్ని చర్యలు చేపడుతున్నాం. డివిజన్ పరిధిలోని పెద్ద స్టేషన్లతో పాటు చిన్నచిన్న స్టేషన్లలో కూడా పరిశుభ్రతకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నాం. స్వచ్ఛభారత్ కార్యక్రమంపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నాం. దీనికి ప్రయాణికుల నుంచి మంచి స్పందన వస్తోంది. మా సిబ్బంది, అధికారులు విశేషస్థాయిలో కృషి చేస్తూ విజయవాడ రైల్వేస్టేషన్‌ను ప్రగతి బాటలో నడిపిస్తున్నారు.

– ఆర్.ధనుంజయులు, డీఆర్ఎం



కళాకారిణి నాట్యభంగిమ



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నాట్య విన్యాసం

అంబికే త్రయంబికే..

శక్తిదాయని, పరమేశ్వరి, మహాకాళి, మహాసరస్వతి, లలితా త్రిపుర సుందరి, సర్వమానవ కోటిని శాసించే జగదాంబను స్తుతిస్తూ ప్రదర్శించిన 'త్రయంబక' నృత్యరూపకం ఆద్యంతం భక్తులను ఆనంద డోలికల్లో ముంచెత్తింది. లలితా సహస్రనామ శక్తి నేపథ్యంగా ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం నిర్వహణలో ఆదివారం విజయవాడలోని మొగల్రాజపురం సిద్ధార్థ కళాశాలలో చెన్నైకి చెందిన శ్రీదేవి నృత్యాలయం నిర్వాహకురాలు షీలా ఉన్నికృష్ణన్ బృందం ప్రదర్శించిన ఈ రూపకం వీక్షకులను భక్తిరససంద్రంలో ముంచెత్తింది. త్రయంబకలోని అంశాలు అంతర్లీనంగా సాగుతూ శక్తి ప్రాధానత్యను వివరిస్తూ రూపకం సాగింది. పుష్పాంజలితో ప్రారంభించి, లోకమాత శక్తిని ప్రార్థిస్తూ లక్ష్మీభజన్, దుఃఖ నివారణాష్టకం, అష్టలక్ష్మి స్తోత్రం, సరస్వతి భజన, నవవర్ణకృతి, మహిషాసురమర్దిని తదితర అంశాలకు నృత్యాలను అభినయించారు. నృత్య దర్శకత్వం, నట్టువాంగం అంశాన్ని షీలా ఉన్ని కృష్ణన్, గీతం, చిత్రాంజలి కృష్ణకుమార్ సహకరించగా, హరిణి జీవిత, భైరవి వెంకటేష్, మృదుల రవికుమార్, మృణాళిని శివకుమార్, రాజదర్శిని, సితార, సంజనా రమేష్, అద్వైత తదితరులు నృత్యాలను అభినయించారు. కార్యక్రమాలను కళాపీఠం కార్యదర్శి చివుకుల సుందరరామశర్మ, తెలుగు అధ్యాపకులు కె.మన్మథరావు నిర్వహించారు.

– విజయవాడ కల్చరల్





జగజ్జనని కైమోడ్పులివే..

AUTO MOBILE



VEHICLE FOR SALE

■మీ పాత కార్లు అమ్మాలన్నా/కొనాలన్నా 2006 పైన మీరు ఊహించిన రేట్లు మీ ఇంటి వద్దే వ్యాల్యు కట్టబడును. జన్యూన్ బై అండ్ సేల్. 81431 62989, 94911 94589 [G-609896]

EDUCATION



■ఎటువంటివిద్యార్హతలేనివారుడైరెక్ట్‌గా10th,ఇంటర్, BA,B.Com,B.Sc,M.A,M.Com,M.Sc(AllGroups) ITI, TTC. పాస్ గ్యారంటి శిక్షణ, శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్,2/11, బ్రాడీపేట, Gnt. 8008145999 [G-597341]

RAJASTHAN VIDYAPEETH UNIVERSITY
DISTANCE EDUCATION
B.TECH / DIPLOMA
(Civil, Mech, Elect, Comp. Sc, Chem, Automobile, etc.)
MBA/MCA/MSc/BBA/BCA
AUTHORISED STUDY CUM EXAM CENTRE
DEEPTHI ACADEMY
KAKINADA. 0884-2369677
98487 37777

■ఒకే సం॥లో/2 1/2 సం॥ B.Sc, B.Com, B.Tech, BA, ఇంటర్, Xలను అన్ని Govt Jobలకు పాస్ గ్యారంటితో పొందుటకు 28-8-17 లోగా సంప్ర॥ 93464 46079 [G-597338]

One Setting (విద్యతో) 2½yrs (విద్యలేకుండా)
B.Sc-B.Com-B.A-B.Tech-MBA
Spot Admissions:17-21st Aug 2017
ఒకే సం॥లో 10th, ఇంటర్ పాస్ గ్యారంటీ
శ్రీసత్యసూర్య
4/18 బ్రాడీపేట, గుంటూరు
9346446079

■డైరెక్ట్‌: 10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597388]

■**Inter/Degree one sitting** Direct 10th B.E.,B.Tech., M.C.A., M.B.A.,B.Ed., M.Ed., B.A., B.Com.,Diploma & P.G. Cont : 8184804474, 9573886603. [P-73]

HOME TUTIONS

■మీ ఇంటి వద్దనే ట్యూషన్ చెప్పబడును. KG-10th(STATE/CBSE/ICSE) Inter (MPC/BiPC) NEET,IIT-JEE, BTech, Spoken English 9290 9290 65 [G-597400]

REALESTATE



PLOT FOR SALE

■చిలకలూరిపేటకు 8 Km, మార్టూరుకు 3 Km, NH-16 (Old NH-5) దగ్గరగా DTCP వారి అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకు అమ్మబడును. లోను/వాయిదాల సౌకర్యం కలదు. Ph: 99499 11691 [G-597394]

■కాటూరి మెడికల్ కాలేజి ఎదురు, గుంటూరు ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర 2009లో పంచాయితీ అప్రూవల్ పొందిన 133చ॥గ॥ ప్లాట్లు 2లక్షలకే & 200చ॥గ॥ ప్లాట్లు 3లక్షలకే. 9492553405 [G-328]

■కృష్ణాజిల్లా అమరావతి దగ్గర కంచికచర్ల సమీపంలో చ॥గ॥ రూ. 2000 నుండి పూర్తి డెవలప్‌మెంట్‌తో ప్లాట్లు అమ్మకము. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర: ✆ 8143225588 [B-884173]


అద్దెకు కావలెను

■**Looking For 8,000Sft Commercial** Space Training Center at Narasaraopet & Chirala ✆ 94934 05931, 98662 76544, 040-40320320 [O-595272]

SERVICES



ASTROLOGY



■ముఖం చూచి జ్యోతిష్యంచెప్పబడును. ప్రేమ,పెళ్ళి, ఉద్యోగం,వ్యవసాయం ఎటువంటి సమస్యలకైన పరిష్కారం గ్యారెంటిగా చూపబడును. ఓంకారం కొండ దేవతలజ్యోతిష్యాలయం,గుంటూరు 7330848744 [G-597381]

BUSINESS OFFER

■పెట్టుబడి పెట్టుకోగల్గి కంప్యూటర్ లేదా స్మార్ట్ ఫోన్ ఉన్నట్లయితే ప్రాజెక్ట్ వర్కు ద్వారా ప్రతినెలా అధిక ఆదాయం సంపాదించే అవకాశం. కరిముల్లా, CPT. 84668 91691, 76619 26184 [G-609588]

క్రొవ్వొత్తుల తయారీ

■శ్రీ క్యాండిల్స్ తెనాలి క్రొవ్వొత్తుల తయారీ ద్వారా రోజుకు అధిక ఆదాయం సంపాదించండి. అచ్చు మైనం అమ్మబడును. తయారు చేసిన క్యాండిల్స్ కొనబడును. 93904 04483, 73827 49492 [G-609703]

GOLD FINANCE



■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 96039 41444 [G-597452]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 7095615131 [G-617307]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0059]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 9908818688 [B-513]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]

■**Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

HEALTH CARE



ఆయుర్వేదం

■దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 88858 08066. [H-693384]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14248]

WANTED



■Wanted Gym Trainer (Male/Female) Receptionist for Smart Life Gym, Main Road Brundavan Gardens, Guntur. Contact: 98492 50250 [G-125]

■Wanted Sales Men for Smart Life ShowRoom(BSA Hercules) 13th Lane, 2nd Cross Road, Arundelpet, Guntur. Contact: 98492 50250 [G-126]

■Bus Drivers మరియు Tata ACE Drivers కావలెను. Licence కలిగి ఉండవలెను. Address: Master Minds, 3/11, Brodipeta, Guntur. Cell No: 9248722282 [G-866]

■Office Boys మరియు Plumbers, Carpenters మరియు Electricians కావలెను. Address: Master Minds, 3/11, Brodipeta, Guntur. Cell No: 9248733349 [G-867]

■Wanted Male HR Executives to work at Guntur. Qualification: MBA HR/MHRM. Minimum 2Years Experience in Recruitment. Address: Master Minds, 3/11, Brodipeta, Guntur. Cell No: 8008550165. Call between 9AM to 6PM [G-868]

■ఎటువంటి పెట్టుబడి లేకుండా నెలకు 10వేలు సంపాదించే అవకాశం. ప్రముఖ విద్యాసంస్థనందు PROలు జిల్లా వ్యాప్తంగా కావలెను. 9063163888 [G-597429]

■ఉచిత హోటల్ మేనేజ్‌మెంట్, 2నెలల కోర్సులు ఉచిత భోజన వసతి. అర్హత: 10 ఆపైన, వయస్సు: 18-30సం॥ సంప్ర॥ 96662 24156, 81258 94085 [G-611919]

■గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు యువతీ, యువకులు, గృహిణులు, రిటైర్డ్ అయినవారు మరియు ఔత్సాహికులు కావలెను.జీతం:10వేలు 7981213624 [G-617301]

■ల్యాబ్ టెక్నీషియన్స్ (DMLT or B.Sc MLT) కావలెను. శ్రీ సిద్దార్ధ హాస్పిటల్, ఓల్డ్ క్లబ్‌రోడ్, కొత్తపేట, గుంటూరు 9440128453 [G-597350]

■గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు 5.00 pm-9.30 pm వరకు పార్ట్‌టైమ్‌తో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: 97039 95405, 74162 23111 [G-617252]

■**Wanted Lady Teachers to teach 2nd** class and English teacher for 6th-10th class. Cont: Sri Sai Chaitanya School, NGO Colony, GNT 9848896048 [G-597451]

■స్థానిక లక్ష్మీపురం మాంటిస్సోరి స్కూలు నందు పనిచేయుటకు ఆయాలు, ట్యూషన్ టీచర్స్ కావలెను. సంప్ర: 81214 00100 [G-1059]


■**Wanted English & Maths,** Social teachers from VI -IX classes & computer teacher. Pls.cont : 8106566577 [G-597423]

■ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్ర:94907 89174, 91332 95777 [G-597421]

■**NMR రిసార్ట్స్ & డెవలపర్స్ నందు** పనిచేయుటకు మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. అ:8thఆపైనా, మంచి జీతం సంప్ర 8977334757, 9640015088 [G-597422]

■అర్జంటుగా కావలెను. PVT కంపెనీలలో కం.ఆపరేటర్స్,సూ.వైజర్స్,అకౌంటెంట్స్,కలెక్షన్,రిసెప్షనిస్ట్,టెలీకాలర్స్,ఎగ్జిక్యూటివ్స్,ఇన్‌ఛార్జ్‌స్,ITIహెల్పర్స్,అ:7-PG 7993976590 [G-597398]

■**C-ZONE** నందు కో-ఆర్డినేటర్స్ కావలెను. అ:డిగ్రీ, PG. Male P/F వ:23- 28సం॥ ఆకర్షణీయమైన జీతం+ కమీషన్. సంప్ర॥ సమయం:9AM-5PM.GNT 8179406898 [G-597418]



■వెంటనే కావలెను. GTS కంపెనీలు, కాలేజీలు ఆఫీసులలో రిసెప్షనిస్ట్-10, కం॥ఆపరేటర్స్ -15, అకౌంటెంట్స్-10,ఇన్‌ఛార్జెస్-20,కలెక్షన్‌బాయ్స్-30, సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్-10.అ:7th-PG.Ph:9703308277 [G-597396]

■ప్రముఖ ఐరన్‌షాపు నందు పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్(Male), లేడి కాషియర్, మార్కెటింగ్ యువకులు, కారు డ్రైవర్లు, 207 డ్రైవర్లు అర్జెంటుగా కావలెను. నల్లపాడురోడ్డు, గుంటూరు. 81254 52525 [G-597299]

■**10th, ఇంటర్, డిగ్రీ,BTech చదివి ఖాళీగా** ఉంటున్నవారికిఆఫీసులు,షోరూమ్‌లు,షాపింగ్ మాల్స్,LTDకంపెనీల్లో మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్‌కలవు. ఓన్లీ ఆఫీస్‌వర్క్ 9502620535 [G-597392]

■రేణుక హాస్పటల్ గాంధి బొమ్మ ఎదురు కొరిటిపాడు గుంటూరులో పనిచేయుటకు ల్యాబ్ టెక్నిషియన్స్, శాంపిల్ కలెక్షన్ బాయ్స్, నర్సింగ్ స్టాఫ్, మార్కెటింగ్‌ఎగ్జిక్యూటివ్స్‌కావలెను.9701490546 [G-94]

■కెనడా కంపెనీ బ్రాంచ్ ఆఫీస్ క్రొత్తగా గుంటూరు లో ప్రారంభించాం. ASగా AMగా వర్కు చేయుటకు B.Tech, PG వారు కావలెను. Good Income లోకల్ వారికి ప్రాధాన్యత 9848586340, 8340893012 [G-597325]

■Wanted Sales Executives experienced preferred for well renowned company Pioneer Mahindra Showroom 8885546828 [G-970]

■ తుమ్మలపాలెం పెప్సీ కంపెనీకి సివిల్/ Ex. ఆర్మీ (M) గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + PF + ESI+ ఇయర్లీ బోనస్‌కలవు. (26 రోజులకు) 8 గం॥ డ్యూటీ, సివిల్ గార్డ్‌నకు 10th పాస్, H: 5'.6", 25-35 సం॥. గుంటూరు నుండి ఫ్రీ రవాణా, ఇంటర్వ్యూ: 23వ తేదీ ఉ॥ 9 గం॥లకు పెప్సీ కంపెనీలో ✆ 80080 22446, 94917 26674 [B-1765]

■ **Wanted Sales Executives, Accontants &** Receptionists to work for M/s. Uma Estates, Besides NRI Medical College, Mangalagiri, Int: 24-8-17 Thu. ✆ 799 799 7192/93/91 [B-599233]

■ కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు లేడీ సేల్స్ మేనేజర్స్ కావలెను. Age : 18-35 yrs, (P/F Time) మంచి జీతం, వాహన సదుపాయం కలదు. Espionage Technologies ✆ 0866-6624959, 92462 92679 [B-451]

■ అర్జంటుగా కావలెను. గుంటూరు మరియు తెనాలిలో ప్రముఖ థియేటర్‌లో పనిచేయుటకు హౌస్ కీపింగ్ & సెక్యూరిటీ స్టాఫ్ కావలెను. ✆ 8297591999, 9985609090. [B-599193]

■ ప్రముఖ కాల్‌సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG మంచి జీతం. సంప : Dial Institutions ✆ 94943 78611 [B-0061]

■ స్వగృహ ఫుడ్స్‌లో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & గరల్స్ కావలెను. వయస్సు : 30 సం॥రాల లోపు, Q : 10th, సంప్ర ✆ 2235350 [B-1103]

■ ఫీజులేదు. **Hyd.**లో ప్రముఖ కం॥లకై హెల్పర్స్, ప్యాకర్స్,సూ॥వై॥ కా॥.ఆకర్షణీయమైనజీతం. రూం+భో॥ఫ్రీ. ESI, PF. సంప్ర:సాయి సంధ్య సర్వీస్, H: 5-271/1, బాలానగర్.Hyd. 9100748953. [H-618934]


■ఉద్యోగాలు: మీ సొంత జిల్లా మండలాల్లో D.O ఉద్యోగాలకై 10th to డిగ్రీ గల స్త్రీ/పు॥ కావలెను. జీతం 8500వేలు వెంటనే ఫోన్/ మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శ్రీనివాస గ్రూప్స్ వరంగల్ సెల్: 7893866238 [WA-545]

■ రైల్వే, ఆర్మీ, నేవీ, ఎర్‌ఫోర్స్, **CRPF, BSF,** సివిల్, APSP, ITBP కై స్త్రీ/పు, శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ, ఫ్రీరూం, బో॥, జిమ్, వెంటనే ఫోన్ చే॥ తేజ అకాడమి. 9704544197 [W-596567]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కృష్ణా తీరంలో సిరులు పండించే పచ్చని పంట భూములకు ఇసుక తవ్వకాలు పెను శాపంగా మారుతున్నాయి. టీడీపీ నేతలు అధికారాన్ని అడ్డం పెట్టుకుని బరి తెగిస్తున్నారు. ఉచిత ఇసుక విధానం అక్రమార్జనకు వరంగా మారింది. గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని నదీ తీరంలో ఇటీవల ఇసుక మేట వేసింది. వాటి తొలగింపు నెపంతో ఇసుకాసురులు బరి తెగిస్తున్నారు. అక్రమ తవ్వకాలతో బంగారంలాంటి భూములు బీడు వారుతున్నాయి.


రెండు మీటర్లకు పైగా తవ్వకాలు

బరి తెగించిన ఇసుకాసురులు

- కృష్ణానదిని కొల్లగొడుతున్న అధికార పార్టీ నేతలు
- పంట భూములకు పెను శాపంగా ఇసుక తవ్వకాలు
- తోట్లవల్లూరు క్వారీలో నిబంధనలకు తూట్లు
- మేటలో తొలగింపు నెపంతో అక్రమార్జనకు పథకం
- ఇసుకాసురులకు కొమ్ము కాస్తున్న యంత్రాంగం
- భవిష్యత్తులో పొంచిఉన్న ముప్పు


కృష్ణాజిల్లా తోట్లవల్లూరు మండలంలో మేటల తొలగింపు పేరుతో నదిలో కలసిన భూముల్లో ఇసుక తవ్వకాలు

కొల్లూరు :

గుంటూరు జిల్లా కొల్లిపరకు కూతవేటు దూరంలో కృష్ణాజిల్లా హద్దులో చేపడుతున్న తవ్వకాల కారణంగా నది అంచు వెంబడి ఉన్న వందలాది ఎకరాల భూములకు పెను ముప్పు పొంచి ఉంది. కృష్ణాజిల్లా తోట్లవల్లూరు మండలం పొట్టిలంక దిబ్బ వద్ద నదీ గర్భంలో కలసి పోయిన భూముల్లో రైతుల్ని అడ్డు పెట్టుకొని పూడిక తీస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేపట్టి సొమ్ము చేసుకుంటూ తీర ప్రాంత వాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. తవ్వకాల వెనుక కృష్ణా, గుంటూరు జిల్లాకు చెందిన అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధుల హస్తం ఉందనేది బహిరంగ రహస్యం.

నిబంధనలకు తూట్లు

క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాల్సిన అధికారులు ఇసుకాసురులకు అండగా నిలుస్తున్నారు. ముడుపులకు కక్కుర్తిపడి వారికి కొమ్ము కాస్తుండటంతో నిబంధనలు అమలు కావడంలేదు. నదీ గర్భంలో కలసిపోయిన భూముల్లో పూడికతీత పేరుతో మూడున్నర ఎకరాల్లో తవ్వకాలకు అనుమతులు పొందారు. భూ యజమానికి మాత్రం ఎకరాకు రూ. 1.50 లక్షలు చెల్లించారు. దీన్ని అడ్డం పెట్టుకుని నది మధ్యలో 1800 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పొట్టి లంక దిబ్బలోని పొలాల్ని తవ్వేస్తున్నారు. దీంతో 400 మంది జనాభా నివసిస్తున్న ఓ గ్రామ మనుగడను ముప్పులోకి నెడుతున్నారు. పొట్టిలంక దిబ్బను ఆనుకొని చేపడుతున్న ఇసుక తవ్వకాల వల్ల వరదల సమయంలో నదీ ప్రవాహ దిశ మారి పంట భూములు మునిగిపోయే ప్రమాదం ఉంది. విచ్చలవిడి తవ్వకాల కారణంగా భూగర్భ జలాలు అడుగంటి సముద్ర జలాలు చొచ్చుకొని వచ్చే ప్రమాదం పొంచి ఉంది. ఇసుక తవ్వకాలపై కఠినమైన నిబంధనలు ఉండాలని న్యాయస్థానాలు గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. టీడీపీ నేతలు కూడా చట్టాలు మా చుట్టాలే అన్నట్లు వ్యవహరిస్తున్నారు.

పొక్లెయిన్లతో తవ్వకాలు

ఆర్సీ చట్టంలో ఉన్న నిబంధనల ప్రకారం నదిలోకి ఎడ్ల బండ్లు, తప్పనిసరైతే ట్రాక్టర్లు మినహా ఇతర భారీ వాహనాలేవి దిగటానికి వీల్లేదు. ఇసుకు తవ్వకాలు జరిపినా కూలీలతో మినహా యంత్రాల్ని ఉపయోగించ కూడదు. పొక్లెయిన్లతో తవ్వకాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. తోట్లవల్లూరు క్వారీలో యంత్రాలతో పట్టపగలే ఇసుక లోడింగ్ చేస్తూ వందల సంఖ్యలో లారీల్లో రవాణా చేస్తున్నా చోద్యం చూస్తున్నారు.

నిబంధనలకు పాతర

మేటల తొలగింపుకు ఇచ్చిన అనుమతులకు మించి రెండు మీటర్లకు పైగా లోతు పెట్టి తవ్వకాలు చేపడుతూ నిబంధనలకు పాతరేస్తున్నారు. గతంలో కృష్ణ నదికి వచ్చిన వరదల కారణంగా సుమారు 700 ఎకరాల భూములు కోతకు గురై నదిలో కలసి పోయాయి. ఎంతో మంది రైతులు నిరాశ్రయులయ్యారు. ప్రస్తుతం నది అంచు వెంబడి చేపడుతున్న తవ్వకాల కారణంగా నదీ ప్రవాహం మారి పంట భూములు నదిలో కలసి పోయే ప్రమాదం ఉంది. ఇప్పటి వరకు పూడికతీతకు అనుమతించిన భూముల్లో వ్యవసాయం చేసిన దాఖలాలు లేవు. అయినా అధికారులు అనుమతులు మంజూరు చేయడంపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ఏకలవ్య సేవా సంఘ జిల్లా అధ్యక్షుడిగా శ్రీకాంత్ నియామకం


పాలపర్తి శ్రీకాంత్‌కు నియామక పత్రం అందిస్తున్న ఏకలవ్య సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు తదితరులు

ఆనందపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకలవ్య సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా పాలపర్తి శ్రీకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొగిలి హరిబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోదావరి చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఈమేరకు ఆదివారం స్థానిక బ్రాడీపేటలోని ఏకలవ్య రాష్ట్ర సేవా సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు వారికి నియామక పత్రాల్ని అందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి సమష్టిగా పాటుపడాలన్నారు. కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రమావత్ కృష్ణ నాయక్, రాష్ట్ర యానాది సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాపట్ల ఏసుబాబు, గిరిజన నాయకులు కట్టా రమేష్, చంద్రనాయక్ పాల్గొన్నారు.

వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి


కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్న ఆదివాసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తిరువీధుల శంకర ప్రసాద్

బాపట్ల : తాడేపల్లిలో గిరిజన బాలిక మృతికి కారణమైన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తిరువీధుల శంకర ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హోంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. పాఠశాలలో రూబెల్లా వ్యాక్సిన్ వేసిన తర్వాతే విద్యార్థిని కత్తి చెంచమ్మ మృతి చెందిందని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఆమె మృతి చెందిందని ఆరోపించారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంక్షేమ సంఘం సభ్యులు కారుమంచి ఏసుపాదం, డేగల ప్రసాద్, దేవరపల్లి రామకోటేశ్వరరావు, ఐ.వెంకట శ్రీనివాసరావు, సూరేపల్లి శ్రీనివాసరావు, జంపాని శ్రీనివాసరావు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

గుంటూరు రూరల్ : ద్విచక్ర వాహనంపై వెళుతూ ఎదురు వెళుతున్న లారీకి ప్రమాదవశాత్తూ ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని పొత్తూరు గ్రామం వద్ద చోటు చేసుకుంది. నల్లచెరువు 8వ లైనుకు చెందిన షేక్ జిలానీ (30) ఆటో డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. ఆతనికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఆదివారం చౌడవరం వద్ద బంధువుల ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా పొత్తూరు సమీపంలో ఎదురు వెళుతున్న లారీ డ్రైవర్ ఒక్కసారిగా యూటర్న్ తీసుకున్నాడు. ద్విచక్ర వాహనంపై వేగంగా వెళుతున్న జిలానీ లారీ వెనుక భాగాన్ని ఢీకొన్నాడు. దీంతో తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గుంటూరు మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మోసం చేస్తే చూస్తూ ఊరుకోం

- ప్రభుత్వానికి కాపు జేఏసీ నేతల హెచ్చరిక


కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేస్తున్న కాపు నేతలు

పాత గుంటూరు : ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాపుల్ని బీసీల్లో చేర్చి రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి తీరా అమలు చేయకుండా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని గుంటూరు జిల్లా కాపు జేఏసీ నాయకులు ఆరోపించారు. ఆదివారం చుట్టుగుంట సెంటర్‌లోని కన్నెగంటి హనుమంతు విగ్రహం వద్ద కొవ్వొత్తులతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు జేఏసీ రాష్ట్ర నాయకులు కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ చంద్రబాబు మూడు సంవత్సరాల నుంచి హామీని అమలు చేయకుండా మోసం చేస్తూనే ఉన్నారన్నారు. ఇప్పుడు నంద్యాల, కాకినాడ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఇంకా కాపుల్ని మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ముద్రగడ పాదయాత్రను అడ్డుకుంటూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. కాపుల్ని అణగదొక్కే ప్రయత్నం చేస్తే అంతా ఏకమై రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెబుతారని తెలిపారు. ఇప్పటికైనా కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు అడపా కాశీ విశ్వనాథం, బండి దుర్గ, మాద రాధ, తులసీ ప్రవీణ్, ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు, నారదాసు వీరమణి, మిరియాల శ్రీనివాస్, శివ, నాగరాజు పాల్గొన్నారు.

గిరిజనుల పొట్టకొడితే సహించం

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

పాత గుంటూరు : దశాబ్దాలుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న భూముల్ని అటవీ అధికారులు దౌర్జన్యంగా లాక్కోవాలని ప్రయత్నిస్తే ప్రతిఘటిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం కొత్తపేటలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బొల్లాపల్లి మండలం పలుకూరు పంచాయతీ పరిధిలోని పలకూరు తండా, ఏనిమిది తండా, లక్ష్మీపురం తండా, సోమ్లా వాగు తండాకు చెందిన సుగాలీలు, గిరిజనులు సాగు చేసుకుంటున్న రెవెన్యూ పట్టా భూముల్ని శనివారం అటవీ అధికారులు పొక్లెయిన్లతో నాశనం చేయడం దారుణమని ఖండించారు. దురాగతాన్ని అడ్డుకున్న గిరిజనులపై అక్రమ కేసులు పెడతామని బెదిరించడం సిగ్గుమాలిన చర్యని పేర్కొన్నారు. గిరిజనులకు రక్షణ కల్పిస్తామని, ఇదే పరిస్థితి కొనసాగితే పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. సమావేశంలో వినుకొండ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మారుతీ వరప్రసాద్ పాల్గొన్నారు.

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్ బయాలజీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అధిఓష్ఠ పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టెండాన్స్
2) టెండాన్స్, లిగమెంట్
3) కీలు, సైనోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్విపోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింఫోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ఫ్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థ్రోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోపిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మేటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్టిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళాదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియేసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భావానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనెసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao

Subject Expert, Hyderabad.



Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?
1) A Pari White
2) P Chinna Blue
3) R Viru Violet
4) O Fani Yellow
5) D Tillu Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10th element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2) 2** **3) 4** **4) 1**
5) 4 **6) 1**

(7-12):

Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75

and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):

Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet

13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):

19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,
21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?
22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

The relation between 1©5 and P8Z is as follows:

(3rd from left) 1 © 5 :
+2 +3
(3rd from right) P 8 Z
–2 –3

'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction

(6th from left) G 9 A :
–2 –3
(6th from right) £ L ?
+2 +3

ప్రతి కవీ ప్రతిపక్షంగానే వ్యవహరించాలి

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత శివశంకర్



ఊదా రంగు కలలు గ్రంథాన్ని ఆవిష్కరించిన డాక్టర్ పాపినేని శివశంకర్, రంగారావు తదితరులు

పాత గుంటూరు: దేశంలో ప్రతి కవీ ప్రతిపక్షంగానే వ్యవహరించాలని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్.పాపినేని శివశంకర్ అన్నారు. బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌వో కార్యాలయంలో ఆదివారం అమరావతి సాహితీమిత్రులు నిర్వహణలో విజయచంద్ర కవిత్వం ఊదా రంగు కలలు గ్రంథావిష్కరణ కార్యక్రమం జరిగింది. సభకు అరసం జిల్లా జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా డాక్టర్.పాపినేని శివశంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కవులే నిజాయితీగా ఉండి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తూ నిజమైన నిర్మాణాత్మక ప్రతిపక్షం పాత్ర పోషించాలని అభిలాషించారు. కలాన్ని మించిన ఆయుధం లేదన్నారు. కవిత్వంలో ప్రేమ, కరుణతోపాటు ఆగ్రహం కూడా అవసరమని గుర్తు చేశారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమాజం సంక్లిష్టంగా ఉంటుందనడం సరికాదన్నారు. సరళంగా భావాయుక్తంగా సమాజాన్ని ముందుకు నడిపించే దిశగా విజయచంద్ర కవిత్వం రాశారని అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్.నూతక్కి సతీష్, డాక్టర్ ఎం.బి.డి.శ్యామలా ప్రేమ, సంస్థ సంస్థాపకులు డాక్టర్.రావి రంగారావు, ఎ.వి.కె.సుజాత, రావెల సాంబశివరావు, బి.ధర్మారెడ్డి, కందిమళ్ల శివప్రసాద్, కనగాల జయకుమార్, డాక్టర్ టి.సేవాకుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు బాజీ ఎంపిక



వినుకొండ: అండర్ –14 రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టులో గుడ్‌షపర్డ్ స్కూల్ విద్యార్థి షేక్ బాజీ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం క్రీడాకారుడు బాజీని ఆదివారం అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 17న గుంటూరు సమీపంలోని జొన్నలగడ్డలో నిర్వహించిన జిల్లా జట్టు ఎంపికలో బాజీ అద్భుత ప్రతిభ కనపరచాడని కొనియాడారు. జిల్లా జట్టుకు ఎంపికైన బాజీ ఈ నెల 21 నుంచి రావెళ్లలో పది రోజులపాటు నిర్వహించే క్యాంపులో ప్రత్యేక తర్ఫీదు పొందనున్నట్లు తెలిపారు. జిల్లా జట్టు క్రీడాకారులకు ఇంటర్నేషనల్ రిఫరీ జగదీశ్వర రెడ్డి మెళకువలు నేర్పనున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 1–3 వరకు ఒంగోలులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరపున బాజీ ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు.

మగువకు తెగువ మంత్రం

- ముగిసిన గరల్స్ సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమం
- ఆత్మస్థైర్యం పెరిగిందంటున్న విద్యార్థినులు



శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

చిన అవుటపల్లి(గన్నవరం రూరల్): మండలంలోని చిన అవుటపల్లిలో డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్‌సెల్ ఆధ్వర్యాన రెండు రోజులపాటు సెల్ఫ్ డిఫెన్స్ ఫర్ గరల్స్ అనే అంశంపై శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 25కళాశాలలకు చెందిన 400 మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. వారికి స్వీయ రక్షణ చర్యలు సూచించారు. పోలీస్, వాసవ్య మహిళా మండలి, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినిధులు చేసిన ఉపన్యాసాలు విద్యార్థులను ఉత్తేజపరిచాయి. శిక్షణ స్ఫూర్తితో రాబోయే కాలంలో ప్రగతి సాధించాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, చెడు అలవాట్లకు బానిసలైన వారిని విముక్తులను చేసే బాధ్యతను నేటి విద్యార్థులు తీసుకోవాలని వక్తలు సూచించారు.

మహిళా సాధికారతకు రక్షణ అవసరం



పిన్నమనేని సిద్ధార్థలో యూనివర్సిటీ ప్రోగ్రాం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేయటం అభినందనీయం. మహిళా సాధికారతకు ఇలాంటి శిక్షణ ద్వారా రక్షణ కలుగుతుంది. ఈ శిక్షణకు పోలీసులు, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థలు కలసి రావటం శుభ పరిణామం.

– వరలక్ష్మి, డాక్టర్స్ సుధా అండ్ నాగేశ్వరరావు సిద్ధార్థ దంత వైద్య కళాశాల విద్యార్థిని

ధైర్యం నింపిన శిక్షణ



ఆత్మ రక్షణ కోసం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో ఇచ్చిన శిక్షణ ఎంతో బాగుంది. రెండు రోజుల్లో నిపుణులచే స్వీయ రక్షణ కోసం పాటించాల్సిన మెళకువలు నేర్పించారు. దీంతో ఆత్మ విశ్వాసం పెరిగింది. ధైర్యంతో దాడులను ఎదుర్కొనే స్థైర్యం వచ్చింది. మన రక్షణతోపాటు సాటి వారిని ఆపద నుంచి రక్షించగలం.

– సంజన, మెడికల్ విద్యార్థి, పిన్నమనేని సిద్ధార్థ కళాశాల

అందరూ సమానమేనన్న భావన పెరగాలి



నేటి కాలంలో మహిళలకు ఈ విధమైన శిక్షణలు అవసరం. మగవారి కన్నా మహిళలు తక్కువనే భావన బలంగా ఉంది. వారికంటే ఎక్కువ కాదు, తక్కువ కాదు. సమానమన్న భావాన్ని అందరూ అంగీకరించాలి. ఆ మేరకు ఈ శిక్షణ ఇచ్చారు. తరచూ ఈ విధమైన శిక్షణ, ధైర్యం ఇచ్చే సదస్సులు మహిళలకు అవసరం.

– షరీన్, కేరళ, నెల్లూరు నారాయణ కళాశాల విద్యార్థిని

ఉపన్యాసాలు స్ఫూర్తి నింపాయి



శిక్షణలో దాడులను ఎదుర్కొనే పద్ధతులు తేలికగా నేర్చుకున్నాం. నిపుణులు నేర్పిన విధానం బాగుంది. వాటితోపాటు విద్యార్థినులు, మహిళలు సమాజంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలో ఉపన్యాసకులు వివరించిన తీరు ఉత్తేజ పరిచింది. నేటి మహిళ వెనుకబాటుకు అడ్డంకిగా ఉన్న భయాన్ని పోగొట్టగలిగారు.

– ఎన్.సాహితి, ఏలూరు, సెంట్ జోసఫ్ మెడికల్ కళాశాల విద్యార్థిని

క్రికెట్‌లో సత్తా చాటిన గుంటూరు జట్టు

విజయనగరంపై తొలి ఇన్నింగ్స్‌లో 111 పరుగుల ఆధిక్యం



బ్యాటింగ్ చేస్తున్న గుంటూరు జట్టు

ఒంగోలు: స్థానిక శర్మ కాలేజీలో గుంటూరు–విజయనగరం జట్ల మధ్య జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లో ఆదివారం గుంటూరు జట్టు ఆధిక్యత చాటింది. తొలి రోజు 2 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ ప్రారంభించిన గుంటూరు జట్టు 79.2 ఓవర్లకు 161 సాధించింది. జట్టు కెప్టెన్ ఎస్.కె. రషీద్ 184 బంతులను ఎదుర్కొని 59 పరుగులు, జి.సాల్మన్‌జాయ్ 24 పరుగులు సాధించారు. విజయనగరం జట్టు బౌలర్ వి.వాసు 27.2 ఓవర్లపాటు బౌలింగ్ చేసి 32 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు కూల్చాడు. టి.దీపుభార్గవ్ 20 ఓవర్లలో 42 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. విజయనగరం జట్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 50 పరుగులకే కుప్పకూలింది. దీంతో గుంటూరు జట్టుకు 111 పరుగుల ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన విజయనగరం జట్టు 30 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 53 పరుగులు సాధించింది. ఎస్.హరీష్, ఎం.రవికిరణ్‌లు చెరో 12 పరుగులతో క్రీజులో ఉన్నారు. గుంటూరు జట్టులో బి.అక్షయ్‌కుమార్ , పి.హరీష్‌లు చెరో వికెట్ పడగొట్టారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి విజయనగరం జట్టు ఇంకా 58 పరుగులు వెనుకబడి ఉంది.

అనంతపురం జట్టు పరుగుపర్వం

- తొలి ఇన్నింగ్స్‌లో 339 పరుగుల భారీ స్కోర్
- 154 పరుగులు చేసిన యోగానంద రెడ్డి
- మొదటి ఇన్నింగ్స్‌లో 61 పరుగులకే శ్రీకాకుళం ఆలౌట్



154 పరుగులు సాధించిన యోగానంద రెడ్డి



6 వికెట్లు తీసిన శ్రీకాకుళం బౌలర్ విజయ్

నరసరావుపేట ఈస్ట్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్–16 బాలుర క్రికెట్ టోర్నమెంట్‌లో ఆదివారం పరుగుల వరద పారింది. వర్షం కారణంగా అంతరాయానికి గురవుతున్న టోర్నమెంట్ ఆదివారం అనంతపురం జట్టు క్రీడాకారులు బ్యాటింగ్ విన్యాసాలతో ఆసక్తిని పెంచింది. ఆంధ్రా పబ్లిక్ స్కూల్‌లోని ఏసీఏ, ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న అండర్–16 క్రికెట్ టోర్నమెంట్‌లో అనంతపురం జట్టు భారీ స్కోరును సాధించింది. నాలుగు వికెట్ల నష్టానికి 43 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో శ్రీకాకుళం జట్టు ఆదివారం బ్యాటింగ్‌ను కొనసాగించి 61 పరుగులకే ఆలౌటైంది. అనంతపురం జట్టులోని వి.గణేష్‌రెడ్డి, బి.వెంకటరమణ చేరో నాలుగు వికెట్లు సాధించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు 339 పరుగుల భారీ స్కోర్ చేసి తొలి ఇన్నింగ్స్‌లో 278 పరుగులు ఆధిక్యత సాధించింది. జట్టులోని యోగానంద రెడ్డి 154 పరుగులు, దత్తా రెడ్డి 66 పరుగులు, హరినాథ్ 56 పరుగులు సాధించి భారీ స్కోరు సాధించడంలో కీలకపాత్ర పోషించారు. శ్రీకాకుళం జట్టులోని టి.విజయ్ ఆరు వికెట్లు సాధించాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో శ్రీకాకుళం జట్టు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 8 పరుగులు చేసింది. పోటీలను అండర్–16 ఏసీఏ సెలెక్షన్ కమిటీ సభ్యుడు కె.కృష్ణమోహన్, జిల్లా సెలెక్షన్ కమిటీ సభ్యుడు టి.అమర్‌నాథ్, కోచ్ వి.కృష్ణ పర్యవేక్షించారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటమొద్దు

- జీవో 64ను వెంటనే రద్దు చేయాలి
- ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు




వ్యవసాయ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

బాపట్ల టౌన్: అవగాహన లేని జీవోలిచ్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తెలిపారు. జీవో 64 రద్దు చేయాలని కోరుతూ 17 రోజులుగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు తరగతులు బహిష్కరించి కళాశాల ముందు ఆందోళనలు, రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఆదివారం ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు విద్యార్థుల సమస్యలపై చర్చించారు. వ్యవసాయ విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేసే జీవో 64 రద్దుపై పోరాటం చేస్తానన్నారు. జీవోను ఎందుకు విడుదల చేశారని నిలదీశారు. దీంతో ఐసీఏఆర్ గుర్తింపు కలిగిన కళాశాలల్లో చదివిన విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రభుత్వ విధానంతో రాష్ట్రంలో అనేక మంది విద్యార్థులు నిరుద్యోగులుగా మిగిలిపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఐసీఏఆర్ గుర్తింపు లేని కళాశాలల్లో విద్యనభ్యసించిన విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వడంతో భవిష్యత్‌లో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదముందన్నారు. ఈ విషయంపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఐసీఏఆర్ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా నివేదిక అందజేస్తామన్నారు. అప్పటికీ సమస్య పరిష్కారం కాని పక్షంలో విద్యార్థుల పక్షాన కలిసి పోరాడుతామని హామీ ఇచ్చారు.


లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.



పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి




నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?



భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



‘తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. బాబు వస్తే జాబు వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగమైనా ఇస్తాం, లేకపోతే నిరుద్యోగ భృతి అందచేస్తాం’ - అని 2014 ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాగ్దానం చేశారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 60 వేల 776 మంది నిరుద్యోగ భృతి కింద దరఖాస్తు చేసుకున్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకు ఒక్కరికి కూడా నిరుద్యోగ భృతిగానీ, ఉద్యోగంగానీ రాకపోవడం విశేషం.



నిరుద్యోగ భృతి భ్రమేనా ?

- మూడున్నరేళ్లుగా నిరీక్షిస్తున్న యువత
- స్పష్టత ఇవ్వని ప్రభుత్వం
- కృష్ణా, గుంటూరు జిల్లాల్లో నిరుద్యోగులు 60 వేల పైచిలుకే
- భృతి ఇవ్వకపోతే ఆందోళన చేస్తామంటున్న యువజన సంఘాలు

తాడేపల్లి రూరల్ :

‘నిరుద్యోగభృతి ఇస్తాం. ఇందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేశాం’ అని మూడున్నరేళ్ల తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల ప్రకటించారు. ఇది ఎప్పటి నుంచి ఇస్తారనే విషయమై ప్రభుత్వం స్పష్టం చేయ లేదు. నిరుగ్యోగ భృతి ఇవ్వాలని కోరుతూ అసెంబ్లీలో పలువురు ఎమ్మెల్యేలు, మండలిలో పీడీఎఫ్ ఎమ్మెల్సీలు పోరాటం చేశారు. నిరుద్యోగ భృతిపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వెలువడ లేదు. ఓ వైపు ఉద్యోగాలు రాక మరో వైపు నిరుద్యోగ భృతి రాక యువత నిరీక్షిస్తున్నారు.

2014 ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామనిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాగ్దానం చేశారు. ఆ మాటను నమ్మి నిరుద్యోగ యువత ఓట్లు వేసి టీడీపీకి అధికారం అప్పగించారు. అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు నిరుద్యోగ భృతి పట్ల ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రతిపక్షాలు, విద్యార్థులు, యువజన సంఘాల నుంచి వ్యతిరేకత రావటం, 2019 ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా మళ్లీ నిరుద్యోగ భృతి పల్లవిని అందుకున్నారు. మూడున్నరేళ్ల తరువాత నిరుద్యోగులకు భృతి కల్పిస్తామని సీఎం ఇటీవల ప్రకటించారు. 18 నుంచి 35 సంవత్సరాలలోపు నిరుద్యోగులకు మాత్రమే చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఇంటర్‌లోపు విద్యార్థులకు రూ.900, డిగ్రీ చదివిన నిరుద్యోగ అభ్యర్థులకు రూ.1500, పీజీ చదివిన నిరుద్యోగ అభ్యర్థులకు రూ.3 వేలు ఇస్తామని వెల్లడించింది. ఇందుకు బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించామని సీఎం చెప్పారు. ఇప్పటి వరకు నిరుద్యోగ భృతికి సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన విధివిధానాలు చేసిన దాఖలాలు లేవు. దీనిపై విద్యార్థి, యువజన సంఘాలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. నిరుద్యోగభృతి ఎప్పటినుండి చెల్లిస్తారో విధివిధానాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

డిగ్రీ చదివిన వాళ్లకి రూ. 3 వేలు ఇస్తామన్నారు



2014 ఎన్నికల తర్వాత డిగ్రీ చదివిన వాళ్లకి 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతిగా అందచేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఎన్నికలు ముగిసి మూడేళ్లు దాటినా నేటికీ నిరుద్యోగ భృతి మీద ఎటువంటి ప్రకటన లేదు. ప్రభుత్వం యువకులకు ఏది చేస్తానన్నా కూడా ఆచరణలో మాత్రం నోచుకోవడం లేదు.

మామిళ్ల ఊహ, డిగ్రీ

రాజధాని వచ్చినా ఉద్యోగాలేవీ ?



రాజధాని ఈ ప్రాంతంలో వస్తే ఉద్యోగావకాశాలు వస్తాయని మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రగల్భాలు పలికారు. రాజధాని ప్రాంతంలో ఇప్పటికీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. బి.కాం. పూర్తయి రెండు సంవత్సరాలు అవుతున్నా ఉద్యోగావకాశాలు లేక తల్లితండ్రుల మీదే ఆధారపడి జీవించాల్సి వస్తుంది. ఇంటర్వ్యూకి వెళితే రూ. 5 వేలు, రూ. 6 వేలు జీతాలు మినహా చదువుకున్న చదువుకు తగ్గ జీతాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వం కూడా ఏమీ పట్టించుకోవడం లేదు.

ఎస్.కె.మీరావలి, డిగ్రీ

నిరుద్యోగ భృతి ఎవరికని ఇస్తారు ?



మూడున్నరేళ్ల తర్వాత నిరుద్యోగ భృతి ఇస్తామంటున్నారు. కానీ ఎవరికి ఇస్తారో, ఏం చదివితే ఇస్తారో, ఎలా దరఖాస్తు చేసుకోవాలో కూడా ఎవరికీ తెలియదు. నిన్నగాక మొన్న నిరుద్యోగ భృతి అందచేస్తామని ప్రకటన చేశారు. అయితే ఎలా దరఖాస్తు చేసుకోవాలో ఏ కార్యాలయంలో అడిగినా ఎవరి దగ్గర నుంచీ సమాధానాలు రావడం లేదు. అసలు ఇస్తారా ఇవ్వరా అని అనుమానంగా ఉంది.

భూపతిరూప, ఇంటర్, సుందరయ్యనగర్

రాఘవయ్య పార్కుకు కొత్త కళ



సందర్శకులతో మాట్లాడుతున్న కమిషనర్ నివాస్

విజయవాడ సెంట్రల్ : స్థానిక బందరు రోడ్డులోని రాఘవయ్య పార్కు కొత్త సొబగులు దిద్దుకుంది. కమిషనర్ జె.నివాస్ పార్కు అభివృద్ధిపై దృష్టి సారించారు. పార్కులోని ఫౌంటెయిన్‌ను ఆధునీకరించడంతోపాటు సెల్ఫీ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. విద్యుత్ ధగధగలతో కాంతులీనుతున్న పార్కును ఆదివారం రాత్రి కమిషనర్ సందర్శించారు. సందర్శకులతో ముచ్చటించారు. మరో రెండు సెల్ఫీ పాయింట్లను అందుబాటులోకి తేవాల్సిందిగా పలువురు కోరగా త్వరలోనే ఏర్పాటు చేయాల్సిందిగా ఉద్యానవనశాఖ అధికారుల్ని కమిషనర్ ఆదేశించారు.

గాండ్ల తెలికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

అఖిల గాండ్ల తెలికుల సంఘం డిమాండ్



అభివాదం చేస్తున్న అఖిల గాండ్ల తెలికుల సంఘ సభ్యులు

విజయవాడ(గాంధీనగర్): గాండ్ల తెలికుల కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిల గాండ్ల తెలికుల సంఘం కన్వీనర్ గాండ్ల వెంకటసుబ్బయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో అఖిల గాండ్ల తెలికుల సంఘం సమావేశం ఆదివారం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గాండ్ల తెలికులను చిన్న చూపు చూస్తోందన్నారు. రాజకీయాల్లో కనీస ప్రాతినిధ్యం లేకుండా పోయిందన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే 40 వేలకుపైగా తమ కులస్తులు ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి దృష్టికి తమ సమస్యలు తీసుకెళదామని వెళితే అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదన్నారు. బీసీ (బీ)లో ఉన్న గాండ్ల తెలికులను బీసీ (ఏ) లో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో విద్యార్థులకు ప్రత్యేక వసతి కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు అవసరమైన నూనె సరఫరా చేసే అవకాశం ఇవ్వాలని విన్నవించారు. సమావేశంలో సంఘం సభ్యులు రుద్ర గోపి, జయదేవ్, గార్లదిన్నె రాజబాబు, మంజు , హరికృష్ణ, పారేపల్లి రమేష్, కె సతీష్, తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ పునరావాస సంస్థ కార్యాలయం ప్రారంభం



ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, ప్రిసైడింగ్ అధికారి జగన్నాథం

విజయవాడ : నగరంలో స్టేట్ గెస్ట్‌హౌస్‌లో ఆదివారం భూ సేకరణ పునరావాస సంస్థ కార్యాలయం లాంఛనంగా ప్రారంభించారు. ల్యాండ్ ఎక్విజేషన్ రీహాబిటేషన్ ప్రిసైడింగ్ అధికారిగా రిటైర్డ్ జడ్జి జగన్నాథం నియమితులయ్యారు. కలెక్టర్ బి. లక్ష్మీకాంతం, జగన్నాథంలు కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ భూములకు సంబంధించిన సమస్యలను భూ సేకరణ పునరావాస సంస్థ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో భూ సమస్యలను ఇక్కడ చర్చిస్తారని వివరించారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం అవార్డులు పాస్ చేసిన తరువాత సివిల్ కోర్టుకు అధికారాలుండవని, టైటిల్ డీడీ పరిహారం చెల్లింపుల్లో గాని ఏమైనా సమస్యలు ఎదురైతే భూ సేకరణ పునరావాస సంస్థ ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డవో హరీస్, అర్బన్ తహసీల్దార్ ఆర్. శివరావు పాల్గొన్నారు.

జయహో జానపదం



కళాకారులను సత్కరిస్తున్న వంశీకృష్ణ, దామోదర గణపతిరావు, మాసాబత్తుల శ్రీనివాస్ తదితరులు

విజయవాడ కల్చరల్ : జానపద గాయకుడు దామోదర గణపతిరావు నిర్వహణలో అంతర్జాతీయ జానపద దినోత్సవాన్ని బందరు రోడ్డులోని ఎంబీకే భవన్‌లో ఆదివారం నిర్వహించారు. గణపతిరావు, రామకృష్ణ ప్రసాద్, సతీష్, మోహినీరాం, పద్మశ్రీ,హరి తదితరులు గానం చేశారు. జానపద గాయకులు(విజయవాడ) ఆర్. పిచ్చయ్య, (ఒంగోలు) నూకతోటి శరత్‌బాబు (ఖమ్మం) ఆలవాల కృపానందంలకు నిర్వాహకులు జానపద పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో జ్యోతిష్య శాస్త్రవేత్త కె.వంశీకృష్ణ, కళా పోషకుడు మాసాబత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మద్యం దుకాణం తొలగించాల్సిందే

ఐద్వా మహిళల ధర్నా

విజయవా(భవానీపురం): జనావాసాల మధ్య వైన్ షాపు తొలగించాలని ఆందోళనలు చేస్తున్న తమకు డబ్బులిచ్చి నోరు మూయించామని ప్రచారం చేయడం సరికాదని ఐద్వా మహిళలు అన్నారు. భవానీపురం క్రాంబ్వే రోడ్‌లోని స్వాతి వైన్ షాపు ముందు ఆదివారం ఐద్వా మహిళలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఐద్వా వెస్ట్ కార్యదర్శి జి. పాలవల్లి మాట్లాడుతూ ఒకవైపు తాము ధర్నా చేస్తుంటే మరోవైపు పోలీసులు దగ్గరుండి మద్యం వ్యాపారాన్ని చేయిస్తున్నారని ఆరోపించారు. గతంలో తమపై పోలీసులు పెట్టిన కేసులకు భయపడలేదనిన్నారు. ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు విక్రం లక్ష్మి, పలువురు మహిళలు పాల్గొన్నారు. కాగా ధర్నా చేస్తున్న మహిళలకంటే అక్కడికి వచ్చిన పోలీసుల సంఖ్య రెండు రెట్లు ఉండటం గమనార్హం.

వరిలో ఎరువుల యాజమాన్యం కీలకం

ఈ వారం వ్యవసాయ సూచనలు



జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులు ఎరువుల యాజమాన్యంలో జాగ్రత్తలు వహించాలి. భూసార పరీక్షను బట్టి సిఫారసు చేసిన ఎరువులను మాత్రమే పైరుకు అందించాలి. చివరి దుక్కిలో మొత్తం భాస్వరం, నత్రజనిలో 3వ వంతు వేయాలి. భాస్వరం, భాస్వరం కలిసిన ఎరువును పైపాటుగా వేయకూడదు. పైరు నాటిన రోజు నుంచి 40 రోజుల వరకు పొలంలో కలుపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలలి. పైరు నాటిన 3 నుంచి 5 రోజుల వ్యవధిలో ఎకరానికి బ్యూటాక్లోర్ 1.25 లీటర్లు లేదా ప్రిటిలాక్లోర్ 0.50లీటర్లు లేదా ఆక్సాడయార్జిల్ 85 గ్రాములు 20 కిలోల పొడి ఇసుకతో కలిసి పలుచగా నీరు ఉంచి చల్లాలి.

జొన్న



- జొన్న పంటలో కలుపు మొక్కల ఉధృతి ఎక్కువగా ఉంటే కలుపును తీయించాలి.
- పంట విత్తిన 30 రోజుల తర్వాత ఎకరాకు 12 కిలోల –నత్రజనినిచ్చు ఎరువును పైపాటుగా వేయాలి.
- జొన్న పైరులో 30 రోజుల తర్వాత నుంచి పంట కోసే వరకు కాండం తొలుచు పురుగు ఎక్కువగా ఆశిస్తుంది. ***దీని నివారణకు విత్తిన 35–40 రోజులలోపు 4 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలను కొండపు సుడుల్లో వేయాలి.***

మొక్కజొన్న

- మొక్కజొన్నలో 30–35 రోజుల దశ వరకు కాండం తొలిచే పురుగు సమస్య ఉంటుంది.
- కాండం తొలిచే పురుగు నివారణకు విత్తనం మొలెత్తిన 10 నుంచి 12 రోజులకు ఎకరానికి మోనోక్రోటోఫాస్ 36 శాతం 320 మిల్లీలీటర్లు లేక కోరాంత్రనిలి ప్రోల్ 18.5 శాతం 60 మిల్లీలీటర్లు పిచికారీ చేయాలి.
- పైరు 25 నుంచి 30 రోజుల దశలో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఎకరాకు 3 కిలోలు మొక్కల సుడులలో వేయాలి.

ప్రొద్దుతిరుగుడు



- జూన్ రెండో పక్షం నుంచి జూలై రెండో పక్షం వరకు విత్తిన పంట ప్రస్తుతం 20–50 రోజుల దశ లో ఉంటుంది.
- విత్తిన 20–25 రోజులప్పుడు గొర్రుతో అంతరకృషి చేసి కలుపును నివారించవచ్చును.
- పంట వయసు 30 రోజులప్పుడు నత్రజనిని యూరియా రూపంలో ఎకరానికి 13 కిలోల చొప్పున పైపాటుగా వేసుకోవాలి.
- పైరు 50 రోజుల వయసున్నప్పుడు మూడో దఫా ఎకారానికి 13 కిలోల యూరియా వేయాలి.

మినుము/పెసర



వర్షాలు అధికంగా పడినా లేదా నీటి తడి పెట్టేటప్పుడు ఎక్కువగా నీరునిలిచినా ఇనుపధాతు లోపం రావడానికి అవకాశం ఉంది.

- ఇనుపధాతులోపం వచ్చిన మొక్కల ఆకులు లేత పుసుపు రంగులో లేక తెలుపు రంగులోకి మారతాయి. ఒక్కొక్కసారి ఆకులపై తుప్పు మరకలు కూడా గమనించవచ్చు. ఇనుపధాతు లోపం గమనించిన వెంటనే 10 లీటర్ల నీటికి 50 గ్రాముల అన్నభేది + 5 గ్రాముల నిమ్మ ఉప్పు + 150 గ్రాముల యూరియా కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.

పత్తి



తొలి రోజులలో పంటను ఆశించే రసంపీల్చు పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 1:4 (ఒక భాగం మందు నాలుగు భాగాలు నీళ్లు) నిష్పత్తిలో విత్తిన 30, 45 రోజులకు కాండం మీద మందుపూత పద్ధతి పాటించాలి.

చెరకు



- వర్షాకాలం పంట పొలంలో అధిక నత్రజని వాడకం, మురుగునీరు నిలబడిపోవడం వల్ల చెరకును పొలుసు పురుగు, దూదేకుల పురుగు, పిండినల్లి, తెల్లీగ ఆశిస్తాయి. ఈ పురుగుల ఉధృతిని గమనించి, ముదురు ఆకులను రెలచి పంట మొత్తం తడిచే విధంగా లీటరు నీటికి 'మలాథియాన్' 3 మిల్లీలీటర్లు లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీలీటర్లు లేదా డైమిథోయేట్ 2.0 మిల్లీలీటర్ల మందు కలిపి పిచికారీ చేయాలి.

మరిన్ని వివరాలకు దగ్గరలోని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ లేదా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ను సంప్రదించగలరు. రైతులు మరిన్ని సలహాల కోసం ఈ ఉచిత ఫోన్ కాల్‌కు కూడా కాల్ చేయవచ్చు 1800 425 0430

డా. కె. రాజారెడ్డి, విస్తరణ సంచాలకులు, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరు - 522509

ఇదేమి దివ్య దర్శనమన్నా..!



శ్రీశైలంలో శుక్రవారం రాత్రి బండలపై పడుకున్న దివ్యదర్శనం భక్తులు



భక్తులకు కేటాయించిన మరుగుదొడ్ల దుస్థితి

- శ్రీశైలంలో 'దివ్యదర్శనం' భక్తులకు అగచాట్లు
- సరైన వసతి కల్పించని ప్రభుత్వం
- కారు చీకట్లో కటిక నేలపై నిద్ర
- కరెంటులేని గదుల కేటాయింపు

సరైన వసతి సౌకర్యం లేక కటిక నేలపై నిద్ర. నిద్రించే జాగా లేక సంచరిస్తున్న వరాహాల పక్కన పాన్పు. బాత్‌రూంకు వెళదామంటే నీళ్లు లేక నరకం.. నీళ్లు ఉంటే బక్కెట్లు లేని దౌర్భాగ్యం. కరెంటు లేక రాత్రంతా జాగారం ఇవీ ప్రత్తిపాడు నుంచి 'దివ్య దర్శనం' యాత్రకు వెళ్లిన భక్తులు శుక్రవారం రాత్రి శ్రీశైల మల్లన్న సాక్షిగా పడిన కష్టాలు.

ప్రత్తిపాడు: నిరుపేద భక్తులు ఉచితంగా పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దివ్యదర్శం పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే ఈ పథకంపై ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడంతో తీర్థయాత్రకు వెళ్లిన భక్తులు పడుతున్న అగచాట్లు అన్నీ ఇన్నీ కావు. ఈ నెల 16వ తేదీన ప్రత్తిపాడు నుంచి నాలుగు బస్సుల్లో 180 మంది భక్తులు దివ్యదర్శన యాత్రకు తరలివెళ్లారు. మొదటి రెండు రోజులు పెద కాకాని, వల్లూరు, శ్రీకాళహస్తి, తిరుచానూరు, తిరుమల, ఒంటిమిట్ట పుణ్యక్షేత్రాలను దర్శించుకుని మూడో రోజు రాత్రి (18వ తేదీ) శ్రీశైలం చేరుకున్నారు. అక్కడ సరైన వసతిని ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. వాస్తవానికి దివ్యదర్శనం యాత్రకు వెళ్లిన భక్తులకు గదులు సమకూర్చి సకల వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయవలసిన బాధ్యత ఆయా ఆలయాల్లో ఉండే దివ్యదర్శనం టీమ్‌పై ఉంటుంది. కానీ వారు భక్తులకు వసతి కల్పించలేకపోవడంతో భక్తులు నరకయాతన అనుభవించారు. కొందరికి గదులు కేటాయించకపోగా మరికొందరికి విద్యుత్ సరఫరా లేని గదులను కేటాయించారు. బాత్‌రూముల్లో నీళ్లు రాని గదులు, నీళ్లు వచ్చీ బక్కెట్లు లేని బాత్‌రూములు ఇచ్చారు. మహిళల బాధలైతే చెప్పనలవి కాదు. ఇక గదులు లేక కొందరు భక్తులు బస్సులపైకి ఎక్కి నిద్రించాల్సి వచ్చింది. దీంతో వారు పడిన బాధలను కొందరు భక్తులు సెల్‌ఫోన్‌ల్లో చిత్రీకరించి దేవాదాయశాఖ అధికారులతో పాటు మీడియాకు పంపించారు. దీంతో వారి కష్టాలు వెలుగులోనికి వచ్చాయి. యాత్ర ముగించుకుని ప్రత్తిపాడుకు వచ్చిన దివ్యదర్శనం భక్తులు విషయాన్ని ప్రత్తిపాడు ఈవో వై నాగార్జున బాబు ఎదుట ఏకరువు పెట్టారు. తాము పడిన బాధలను లిఖితపూర్వకంగా రాసి సంతకాలు చేసి మరీ దేవాదాయశాఖ అధికారులకు అందించారు.

'సంకల్పంతో సిద్ధి' జయప్రదం కావాలి

అధికారులకు జేసీ ముంగా వెంకటేశ్వరరావు ఆదేశం



గుంటూరు వెస్ట్: కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్న సంకల్పంతో సిద్ధి కార్యక్రమం విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్–2 ముంగా వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు అయ్యే విధంగా ఏం చర్యలు తీసుకోవాలనే విషయంపై కార్యక్రమం జరుగుతుందన్నారు. దీని కోసం కేంద్రం ప్రత్యేకంగా 7 సూత్రాలను ప్రవేశపెట్టిందని చెప్పారు. సోమవారం మధ్యాహ్నం 3:30 గంటలకు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సభ ఉంటుందన్నారు. న్యూ ఇండియా మదనం పేరుతో శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రాలు సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయన్నారు. కేంద్ర మంత్రి సృజనా చౌదరితోపాటు అనేక మంది ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొంటారన్నారు. దాదాపు వెయ్యి మంది రైతులు హాజరవుతారని తెలిపారు. మంచినీరు, పార్కింగ్, భద్రత వంటి అంశాల్లో జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ యుగంధర్ కుమార్, తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ డి.శ్రీనివాసులు, రిజిస్ట్రార్ డాక్టర్ జి.గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

దళితుల పక్షాన పోరాటాలు అవసరం

మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షుడు బంకా

సత్తెనపల్లి: దళిత ఉద్యోగుల పక్షాన పోరాడే సామర్థ్యం గల నాయకత్వం కొరవడిందని మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత ఎంప్లాయీస్ (ఏపీ) జిల్లా అధ్యక్షుడు బంకా వాసుబాబు అన్నారు. పట్టణంలోని బాప్టిస్ట్ చర్చి వద్ద మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత ఎంప్లాయీస్ (ఏపీ) ప్రథమ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో అంబేడ్కర్ ఆలోచనా విధానాన్ని బలపరుస్తూ సాగాలని పిలుపునిచ్చారు. నూతన ఉద్యోగ నాయకత్వ నిర్మాణాన్ని ఆకాంక్షించే 13 జిల్లాలోని దళిత ఉద్యోగుల సమాహారంగా మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత ఎంప్లాయిస్ నిర్మించినట్లు తెలిపారు. సమావేశంలో ఉపాధ్యాయులు కె. సుధాకర్, ఎస్. విజయరాజు, బి. రామారావు, కె. బాబురావు, సి.హెచ్. కమలాకరరావు, పి. నాగరాజు, కె. ప్రశాంత్, గార్లపాటి సునీల్‌రాజు, గడ్డం రాజేంద్ర, కలపాల ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



అభ్యుదయ విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు



అభ్యుదయ విద్యార్థిని నాట్య భంగిమ



గుంటూరు హ్యాపీ సండే కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు



సత్తెనపల్లిలో సినిమాల పాటలకు చిన్నారుల స్టెప్స్



గుంటూరు హ్యాపీ సండేలో అభ్యుదయ డిగ్రీ కాలేజీ విద్యార్థినుల యోగ విన్యాసాలు



మంగళగిరి హ్యాపీ సండేలో యువతుల నృత్యాలు

ఉరిమే ఉత్సాహం..

నగరంపాలెం (గుంటూరు) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు ప్రాంతాల్లో హ్యాపీ సండే కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మీపురం సెంటరులోని మదర్ థెరిస్సా విగ్రహం వద్ద నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమం సరదా సరదాగా సాగింది. అభ్యుదయ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. విద్యార్థినులు యోగసనాలు, సంప్రదాయ నృత్యాలతో పాటు, వెస్టన్, ఫ్లాష్ మాబ్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ కె. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ హ్యాపీ సండే కార్యక్రమంలో ప్రజలు పేక్షకులుగా కాకుండా ప్రదర్శనలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ కమిషనర్లు ఎం. ఏసుదాసు, శ్రీనివాసరావు, ఫెస్ట్ సమాచార ప్రైవేట్ లిమిటెడ్, అభ్యుదయ మహిళా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థినులు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.



ఫ్లాష్ మాబ్‌లో అభ్యుదయ మహిళా డిగ్రీ కాలేజీ విద్యార్థినులు

విద్యార్థులు చదువులో బాగా రాణించాలి

– సినీ రచయిత, నటుడు, దర్శకుడు జనార్ధన మహర్షి



విద్యార్థులకు ఉపకార వేతనం, నోటు పుస్తకాలు అందజేస్తున్న జనార్ధన మహర్షి

తెనాలి : మనిషి మెదడు అద్భుతమైన భాండాగారం.. జ్ఞాన సంపద వృద్ధి చెందే విద్యార్థి దశలో శ్రద్ధగా చదువుకోవాలని సినీ రచయిత, నటుడు, దర్శకుడు జనార్ధన మహర్షి సూచించారు. చదువుతో ఉన్నతంగా ఎదిగి, పుట్టిన ఊరు పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేయాలని కోరారు. పట్టణానికి చెందిన గాయత్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఏటా నిర్వహిస్తున్న బ్రాహ్మణ విద్యార్థినీ, విద్యార్థులకు ఉపకార వేతనాలు, నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం రామలింగేశ్వరపేటలోని మూల్పూరు సుబ్రహ్మణ్యశాస్త్రి కళ్యాణమండపంలో నిర్వహించారు.


ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనార్ధన మహర్షి మాట్లాడుతూ స్కూలు రోజుల్లో తాను ఇష్టంతో కాకుండా భయంతోనే చదవగలిగినట్టు గుర్తు చేసుకున్నారు. తర్వాత చదువు గొప్పదనం తెలుసుకున్నానని చెప్పారు. 'గాయత్రి' సంస్థ సహకారంతో విద్యార్థులు మరింత పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఉపకార వేతనాలను అందించారు. ఆచార్య పిరాట్ల నారాయణమూర్తి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ఫోర్ స్క్వేర్ హోమ్స్ ప్రై. లిమిటెడ్ (హైద్రాబాద్) డైరెక్టర్ చివుకుల సుందరం, సొసైటీ వ్యవస్థాపకుడు వేమూరి విజయభాస్కర్, జూటూరి సత్యనారాయణ, ఇంజినీరు సుబ్రహ్మణ్యం, అద్దేపల్లి లక్ష్మణశాస్త్రి, నారాయణం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే అవకాశాలు అవే వస్తాయి..

- లక్ష్యం ఏర్పర్చుకుని ఆ దిశగా ముందుకు సాగాలి
- గుంటూరు మెడికల్ విద్యార్థికి అరుదైన గౌరవం
- స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా అవకాశం

ఆనందపేట (గుంటూరు) :

ఇష్టపడి చదివితే అద్భుతమైన అవకాశాలు వాటంతటవే వస్తాయని డాక్టర్ కార్తీక్ మిక్కినేని అన్నారు. అమెరికాలోని ప్రతిష్టాత్మకమైన స్టాన్‌ఫోర్ట్ యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు గుంటూరు బ్రాడీపేటకు చెందిన డాక్టర్ కార్తీక్. పిట్స్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో వ్యాస్కులర్ సర్జన్ విభాగంలో పీజీ చేసిన కార్తీక్‌కు స్టాన్‌ఫోర్ట్‌లో అవకాశం రావటం ఆయనకు దక్కిన అరుదైన గౌరవం. వ్యాస్కులర్ సర్జన్ విభాగం పూర్తి చేసి స్టాన్‌ఫోర్ట్ యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా అవకాశం సాధించిన తొలి భారతీయుడే కాక, ఆసియాలోనే తొలి వైద్యుడు కార్తీక్ మిక్కినేని కావటం గమనార్హం. ఆయన తండ్రి పురుషోత్తం గుంటూరులో బిల్డర్. తల్లి జయంతి గృహిణి. ఆయన చెల్లెలు కావ్య కూడా డాక్టర్ కావడం గమనార్హం. అరుదైన అవకాశాన్ని సొంతం చేసుకున్న కార్తీక్ ఆదివారం 'సాక్షి'తో మాట్లాడారు. వివరాలిలా ఉన్నాయి.



తాతయ్య, నాయనమ్మలతో డాక్టర్ కార్తీక్

తాతయ్య ప్రోత్సాహం మరువలేనిది..

తాతయ్య మిక్కినేని సీతారామదాసు వెన్నంటి ఉండి అందించిన ప్రోత్సాహం మరువలేనిదని డాక్టర్ కార్తీక్ చెప్పారు. న్యాయవాదిగా విధులు నిర్వహించే తాతయ్య నిత్యం సలహాలు, సూచనలు ఇస్తుండే వారన్నారు. ఆయన ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల సంపూర్ణ సహకారం తాను ఈ స్థాయికి చేరేందుకు దోహదపడ్డాయని కార్తీక్ తెలిపారు.

2004 నుంచి 2010 వరకు గుంటూరు మెడికల్ కాలేజీలో ఆయన ఎంబీబీఎస్ చదివారు. అందులో 14 బంగారు పతకాలు సాధించారు. ఆ తర్వాత అమెరికాలోని ఫిట్స్‌బర్గ్ యూనివర్శిటీలో ఏడాది పాటు వ్యాస్కులర్ సర్జరీలో పీజీ పూర్తి చేశారు. పీజీ పూర్తి చేస్తున్న సమయంలోనే ఆయన ప్రతిభను గుర్తించిన స్టాన్‌ఫోర్ట్ యూనివర్శిటీ అందులో ప్రొఫెసర్‌గా అవకాశం ఇచ్చింది. అంతే కాకుండా అమెరికాకు, విశ్వవిద్యాలయానికి ఆయన అవసరం ఉందని గ్రహించి వీసా అవసరం లేకుండానే ఉద్యోగావకాశం కల్పించాలని యూఎస్ ప్రభుత్వానికి యూనివర్శిటీ లేఖ రాసింది. మూడేళ్ళ పాటు స్టాన్‌ఫోర్ట్ ఒప్పందం చేసుకుంది.

అలాగే, వ్యాస్కులర్ సర్జరీ వైద్యం ఇండియాకు చాలా అవసరమని ఆయన చెప్పారు. మూడేళ్ళ తర్వాత భారతదేశానికి తిరిగి వచ్చి అమరావతిలో హాస్పిటల్ నిర్మించి వ్యాస్కులర్ సర్జరీలో వైద్య సేవలు అందించటమే కాకుండా జూనియర్ డాక్టర్‌లకు విద్యాభ్యాసం చేస్తానని ఆయన తెలిపారు.



యూనివర్సిటీ అగ్రిమెంట్



కార్తీక్ ఫెలో సర్టిఫికెట్

WONDER KID

వారెవ్వా.. హాసిని



మూడంకెల సంఖ్యల్లో 150 వరకూ వర్గాలు, వివిధ సంఖ్యలకు వర్గమూలాలు, మ్యాజిక్ స్క్వేర్స్ నింపడం, రసాయన శాస్త్రంలోని మూలకాల పేర్లు- కాన్ఫిగరేషన్, పుట్టిన సంవత్సరం-నెల-తేదీ ఆధారంగా వారం చెబుతూ అసమాన ప్రతిభ కనబరుస్తోంది హాసిని. సీతారామపురానికి చెందిన ఏడేళ్ల చిన్నారి మున్నంగి హాసిని గణితం, రసాయనశాస్త్రం, జనరల్ నాలెడ్జిలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది. ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం హాసిని గణిత ప్రదర్శన నిర్వహించారు. దేశాలు, రాష్ట్రాలు, వాటి రాజధానుల పేర్లను తడముకోకుండా చెప్పింది. ఈ ప్రదర్శనకు హాజరైన జాయింట్ పోలీస్ కమిషనర్ రమణకుమార్ చిన్నారి ప్రతిభను పరీక్షించారు. ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఆమె జ్ఞాపకశక్తిని ప్రశంసించి దుశ్శాలువాతో సత్కరించారు. నాలుగు సింహాల స్థూపాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో తరగతి చదువుతున్న హాసిని క్లిష్టమైన గణిత ప్రక్రియలు చేయడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉమాశంకర్ కుమార్తె హాసిని ప్రతిభావంతురాలు కావడం గర్వకారణమన్నారు. ఏసీపీ కంచి శ్రీనివాసరావు, సీఐలు పవన్‌కుమార్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు. – గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్)



జాయింట్ కమిషనర్ రమణకుమార్ సమక్షంలో ప్రతిభ కనబరుస్తున్న హాసిని

లహరి గుడివాడ.. తెలుగు రంగస్థలంపై కొత్త వెలుగు. కళలంటేనే ఆమడదూరం పరిగెడుతున్న యువతకు ఆదర్శంగా నిలుస్తూ.. ఒకే పరిషత్ పోటీల్లో మూడు, నాలుగు ప్రదర్శనలు, ఒకేరోజు వేర్వేరుచోట్ల రెండేసి నాటికల్లో నటిస్తూ బిజీగా ఉన్న ఆర్టిస్టు. మెకానికల్ ఇంజినీరింగ్ చేసినా, ఉద్యోగం కోసం పర్యాటకంలో పీజీ చదివినా జీవితం యాంత్రికంగా ఉండాలనుకోలేదు. సహజసిద్ధమైన సృజనను మెరుగుపరుచుకుని బుల్లితెరపై రాణించారు. అక్కడే స్థిరపడదలచుకోలేదు. రంగస్థలంపై అరంగేట్రం చేసి, నాటకకళకు అంతకిమయ్యారు. ఇటీవల తెనాలిలో అవయవదానంపై ప్రదర్శించిన 'గుప్పెడంత గుండెలో'లో నటించిన లహరి, 'సాక్షి'తో మాట్లాడారు. ఆవిశేషాలు ఆమె మాటల్లోనే.. – తెనాలి



'రంగస్థలం'కు నవీనకాంతి

లహరి గుడివాడ

INTERVIEW

సృజనపై అభిరుచితోనే అరంగేట్రం

మాది గుంటూరు. నాన్న శ్రీనివాసరావు వ్యాపారి. అమ్మ మాధవీలత ఎయిడెడ్ కాలేజీలో హిందీ అధ్యాపకురాలు. 2010లో బీటెక్ పూర్తిచేశాక, టూరిజంలో పీజీ చేశాను. కొద్దికాలమే ఉద్యోగం చేసినా మనసుకు సరిపడలేదు. అప్పుడే వివాహమైంది. మావారు రమేష్ ఫొటోగ్రాఫర్. ఒకసారి జెమినీలో 'దామిని' సీరియల్ షూటింగ్ గుంటూరులో ఆరంభించారు. ఆడిషన్‌కు వెళ్లిన నేను అనుకోకుండా అందులో విలన్ క్యారెక్టర్‌కు ఎంపికయ్యాను. 90 ఎపిసోడ్ల సీరియల్‌లో 70 నటించాను. అప్పుడే నాటక దర్శకుడు నాయుడు గోపి, సీనియర్ నటి లక్ష్మి పరిచయమయ్యారు. ఆ క్రమంలో నా అడుగులు రంగస్థలంకేసి నడిచాయి.

కళలపై ఆసక్తి తోడ్పడింది

చదువుకునేప్పుడే మైమ్, మోనో యాక్షన్‌లో ప్రవేశముంది. కొన్ని థీమ్స్ నేనే అనుకుని చేస్తుండేదాన్ని. టీవీ షోలలోనూ పాల్గొన్నాను. 2009లో ఇంజినీరింగ్‌లో ఉండగా జాతీయస్థాయిలో మైమ్, జానపద నృత్యంలో గెలిచా.



'పాదుకాపట్టాభిషేకం'లో సీతగా..

నాయుడు గోపి, సాంబ శివరావు, రవీంద్ర రెడ్డి, గోపరాజు విజయ్, సత్యనారాయణ వంటి ప్రముఖుల నాటక సమాజాల ఆదరణ లభించింది. వరికూటి శివప్రసాద్, షఫీ దగ్గర హాస్యం, సుబ్బరాజు నుంచి పౌరాణికం నేర్చుకున్నాను.

నాటకరంగమే జీవితమైంది

అవకాశాలు వెంటనే రావడంతో నాటకరంగమే జీవితమైంది. నాలుగేళ్లుగా అనేక సాంఘిక, పౌరాణిక నాటిక/నాటకాల్లో నటించాను. రెండు నిశ్శబ్దాల మధ్య, పల్లవి-అనుపల్లవి, బ్రతకనివ్వండి, బృందావనం, అంతా మనమంచికే, గుప్పెడంత గుండెలో వంటి సాంఘికాలు, పాదుకా పట్టాభిషేకం, కవయిత్రి మొల్ల, సౌదామిని, రోషనార, మనోరంజితం, పల్నాటియుద్ధం వంటి పౌరాణిక నాటకాల్లో నటిస్తున్నా. సీత, మాంచాల పాత్రలకు మంచి పేరొచ్చింది. సాంఘిక నాటకాల్లో కామెడీ పాత్రల్లో రాణిస్తూ వచ్చిన నేను, ఇప్పుడు సీరియస్ పాత్రల్లోనూ మెప్పిస్తున్నా. విజయవాడలో 'సుమధుర' హాస్యనాటికల పోటీల్లో వరుసగా ప్రథమ బహుమతి అందుకుంటూ వస్తున్నా. 'బ్రతకనివ్వండి' నాటికలో 'ఉత్తమ నటి' అవార్డు గెలిచా. నంది నాటకోత్సవాల్లో పలు ప్రదర్శనల్లో నటించాను.

రంగస్థల ప్రదర్శనలతో సంతృప్తి

ప్రస్తుతం నాటకరంగంలో మహిళా నటీమణుల కొరత కనిపిస్తోంది. మా కజిన్ సిస్టర్ అమృతవర్షిణి, నాకు అవకాశాలు హెచ్చుగా ఉన్నాయి. ఇద్దరం ఏడాదిలో 300 రోజులు ప్రదర్శనలు చేస్తున్నాం. రంగస్థలంపై ఇప్పుడు మహిళలకు అవకాశాలు హెచ్చుగా ఉన్నాయి. పట్టుదలతో నటన నేర్చుకుని, దర్శకుడు చెప్పినట్టు నటించగలిగితే రాణిస్తారు.



ఇటీవల పినాకినీ ఎక్స్‌ప్రెస్ రజతోత్సవం సందర్భంగా ప్రత్యేక వేడుకలు (ఇన్‌సెట్‌లో) ప్రయాణికులతో కేక్ కటింగ్

వినూత్న రైల్వే

విజయవాడ రైల్వేస్టేషన్ వినూత్న కార్యక్రమాలతో మరింత పురోగతి సాధిస్తోంది. ఎప్పుడూ రద్దీగా ఉండే విజయవాడ జంక్షన్ మీదుగా రోజూ 350కిపైగా ఎక్స్‌ప్రెస్, పాసింజర్ రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. అన్ సీజన్‌లో లక్షన్నర, సీజన్‌లో రెండు లక్షల మంది ప్రయాణికులు వచ్చివెళ్తుంటారు. ఈ మేరకు ప్రయాణికులు, సిబ్బందికి ఉపయోగపడేలా, రైల్వేస్టేషన్ మరింత ప్రగతి సాధించేలా ఇక్కడి రైల్వే అధికారులు వినూత్న కార్యక్రమాలు ప్లాన్ చేస్తున్నారు. - రైల్వేస్టేషన్ (విజయవాడ)

స్వచ్ఛమేవ జయతే..

విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని వివిధ రైల్వేస్టేషన్‌లలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపడుతున్నారు. ఈనెల 16 నుంచి 31వ తేదీ వరకూ ఈ కార్యక్రమం జరుగుతోంది. డీఆర్‌ఎం ఆర్.ధనుంజయులు, ఏడీఆర్‌ఎం కె.వేణుగోపాలరావు వంటి ఉన్నతాధికారులు పాల్గొని కిందిస్థాయి అధికారులు, సిబ్బందిలో స్ఫూర్తి నింపుతున్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా స్టేషన్‌లోని 10 ప్లాట్‌ఫాంలు, విశ్రాంతి మందిరాలు, తారపేట టెర్మినల్ పార్శిల్ కార్యాలయాలను శుభ్రం చేస్తున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్‌తో పాటు డివిజన్‌వ్యాప్తంగా ఉన్న వివిధ స్టేషన్‌లు, పలు రైళ్లలో ఈ కార్యక్రమం చేపట్టడమే కాకుండా ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నారు.

పినాకినీ ఎక్స్‌ప్రెస్‌కు పుట్టినరోజు

విజయవాడ నుంచి చెన్నైకు రాకపోకలు సాగించేందుకు ఒక ఎక్స్‌ప్రెస్ రైలు కావాలన్న పలు వ్యాపార, కార్మిక సంఘాల విజ్ఞప్తి మేరకు 1992, జూలై ఒకటో తేదీన రైలు నంబరు 12711–12712 విజయవాడ–చెన్నై–విజయవాడ పినాకినీ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. అత్యంత సౌకర్యవంతమైన సీటింగ్‌తో ప్రయాణికులకు ఆహ్లాదకరమైన ప్రయాణాన్ని ఈ రైలు అందిస్తోంది. 431 కిలోమీటర్ల విజయవాడ నుంచి చెన్నైకు ప్రయాణికులను కేవలం 7 గంటల్లో చేరవేస్తోంది ఈ రైలు. ఈ రైలు రజతోత్సవాన్ని గతనెల ఒకటో తేదీన విజయవాడ రైల్వేస్టేషన్ మేనేజర్ సీహెచ్ సురేష్, ఇతర అధికారులు వైభవంగా జరిపారు. రైలును అందంగా అలంకరించడంతో పాటు ప్రయాణికులతో కేక్ కట్ చేయించి వేడుకలు చేశారు.



విజయవాడ రైల్వేస్టేషన్‌లో అధికారులు చేపట్టిన స్వచ్ఛభారత్

సిబ్బంది సేఫ్టీకి ప్రాధాన్యం

వేసవిలో రైలు డ్రైవర్లు, గార్డులు తదితర సిబ్బంది దాహార్తిని తీర్చేందుకు డీఆర్‌ఎం ఆర్.ధనుంజయులు ఆదేశాల మేరకు సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ నహేమియా ఆధ్వర్యంలోని అధికారులు, సిబ్బంది అటు దువ్వాడ (విశాఖపట్నం జిల్లా) నుంచి ఇటు నెల్లూరు జిల్లా తడ వరకూ విస్తరించి ఉన్న విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని వివిధ రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. లస్సీ, మజ్జిగ పంపిణీ చేశారు. అంతేకాదు.. సిబ్బంది బాగోగులు తెలుసుకునేందుకు 'హై సీ హో' కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఉద్యోగికి ఫోన్‌చేసి బాగోగులు అడిగి తెలుసుకుంటారు.

ఆపరేషన్ ముష్కాన్

ఇంటి నుంచి వివిధ కారణాలతో వచ్చి విజయవాడ రైల్వేస్టేషన్‌లో తిరుగుతున్న చిన్నారుల వివరాలు తెలుసుకుని వారి తల్లిదండ్రులకు చేర్చడానికి 'ఆపరేషన్ ముష్కాన్' కార్యక్రమం చేపట్టారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన రైల్వే ఎస్పీ కేవీ మోహనరావు ఆదేశాల మేరకు జీఆర్పీ సీఐ జి.రత్నరాజు బృందం ఆపరేషన్ ముష్కాన్‌ను చేపట్టింది. రెండు నెలల్లో చైల్డ్‌లైన్ బృందం సహకారంతో పలువురు చిన్నారులను వారి తల్లిదండ్రులకు అప్పగించారు.



ఆపరేషన్ ముష్కాన్‌లో ఓ చిన్నారిని తండ్రికి అప్పగిస్తూ..

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కలిస్తాం



ప్రయాణికుల భద్రతతో పాటు మెరుగైన సౌకర్యాల కల్పనకు మరిన్ని చర్యలు చేపడుతున్నాం. డివిజన్ పరిధిలోని పెద్ద స్టేషన్లతో పాటు చిన్నచిన్న స్టేషన్లలో కూడా పరిశుభ్రతకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నాం. స్వచ్ఛబారత్ కార్యక్రమంపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నాం. దీనికి ప్రయాణికుల నుంచి మంచి స్పందన వస్తోంది. మా సిబ్బంది, అధికారులు విశేషస్థాయిలో కృషి చేస్తూ విజయవాడ రైల్వేస్టేషన్‌ను ప్రగతి బాటలో నడిపిస్తున్నారు.
– ఆర్.ధనుంజయులు, డీఆర్‌ఎం



కళాకారిణి నాట్యభంగిమ




ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నాట్య విన్యాసం

అంబికే త్రయంబికే..

శక్తిదాయని, పరమేశ్వరి, మహాకాళి, మహాసరస్వతి, లలితా త్రిపుర సుందరి, సర్వమానవ కోటిని శాసించే జగదాంబను స్తుతిస్తూ ప్రదర్శించిన 'త్రయంబక' నృత్యరూపకం ఆద్యంతం భక్తులను ఆనంద డోలికల్లో ముంచెత్తింది. లలితా సహస్రనామ శక్తి నేపథ్యంగా ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం నిర్వహణలో ఆదివారం విజయవాడలోని మొగల్రాజపురం సిద్ధార్థ కళాశాలలో చెన్నైకి చెందిన శ్రీదేవి నృత్యాలయం నిర్వాహకురాలు షీలా ఉన్నికృష్ణన్ బృందం ప్రదర్శించిన ఈ రూపకం వీక్షకులను భక్తిరససంద్రంలో ముంచెత్తింది. త్రయంబకలోని అంశాలు అంతర్లీనంగా సాగుతూ శక్తి ప్రాధానత్యను వివరిస్తూ రూపకం సాగింది. పుష్పాంజలితో ప్రారంభించి, లోకమాత శక్తిని ప్రార్థిస్తూ లక్ష్మీభజన్, దుఃఖ నివారణాష్టకం, అష్టలక్ష్మి స్తోత్రం, సరస్వతి భజన, నవవర్ణకృతి, మహిషాసురమర్దిని తదితర అంశాలకు నృత్యాలను అభినయించారు. నృత్య దర్శకత్వం, నట్టువాంగం అంశాన్ని షీలా ఉన్ని కృష్ణన్, గీతం, చిత్రాంజలి కృష్ణకుమార్ సహకరించగా, హరిణి జీవిత, భైరవి వెంకటేష్, మృదుల రవికుమార్, మృణాళిని శివకుమార్, రాజదర్శిని, సితార, సంజనా రమేష్, అద్వైత తదితరులు నృత్యాలను అభినయించారు. కార్యక్రమాలను కళాపీఠం కార్యదర్శి చివుకుల సుందరరామశర్మ, తెలుగు అధ్యాపకులు కె.మన్మథరావు నిర్వహించారు.
– విజయవాడ కల్చరల్





జగజ్జనని కైమోడ్పులివే..